

## చిన్న సినిమాలకు ప్రోత్సాహం కల్పిస్తాం

**సినీ పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం**


**రాచకొండలో ఫిల్మ్‌సిటీ - మంత్రి కోమటిరెడ్డి**

2 లో..

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 06, సెప్టెంబర్ 2024 16 పేజీలు



# వస్తున్నాం.. సర్దుకోండి



**భువనగిరి, ప్రభాతవార్త :**

ప్రజల ఆరోగ్యాన్ని పీల్చిపిప్పి చేస్తున్న కల్తీ మద్యాన్ని నిరోధించాల్సిన ఎక్సైజ్ శాఖ నిద్రమత్తులో జోగుతున్న అధికారుల వ్యవహారంపై ఇటీవల ప్రభాతవార్త వరుస కథనాలతో ఎక్సైజ్ శాఖను కుదిపేస్తుంది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంతో పాటు నిబంధనలను తుంగలో తొక్కుతూ అనధికారిక సిట్టింగ్‌లను కొనసాగిస్తున్న నిర్వహకులపై కొరడా జులిపించాల్సిన ఎక్సైజ్ శాఖలోని కొంతమంది సిబ్బంది నిర్వ హకులకు సమాచారం ఇచ్చి దాడులు చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రం నడిబొడ్డునే అనధికారిక బార్లను తలపిస్తూ అక్రమ సిట్టింగ్‌లు నిర్వహించడంతో పాటు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్న

- దాడులకు ముందే వ్యాపారులకు లీకులు
- చీకటి వ్యాపారానికి ఆబ్కారీ అండదండలు
- నెలవారిమామూళ్లతో వర్ధిల్లుతున్న స్నేహం
- అనధికార సిట్టింగ్‌లపై చర్యలుశూన్యం

2వ పేజీలో...





2 లో..

# అయోమయంలో.. వరద బాధిత రైతులు

**మఠంపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

మఠంపల్లి మండలకేంద్రంలో గత మూడురోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు పంటలు, చెరువు కట్టలు తెగి వందలాది ఎకరాలలో రైతులు పంట పొలాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పొలాల్లో ఇసుక మేటలు వేసి బండరాళ్లతో సేద్యం చేసేందుకు సాధ్యం కాకుండా తయారయ్యాయి. రెండు రోజుల క్రితం మఠంపల్లి మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో

## బయోమెట్రిక్ హాజరును తనిఖీ చేసిన కలెక్టర్


**ప్రభాతవార్త, సూర్యాపేట:**

చనిపోయిన కార్మికుల కుటుంబ సభ్యులకి లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా అందించే నష్టపరిహారం కుటుంబ సభ్యులకి ఆర్థిక భరోసాన్ని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం జిల్లా కార్మిక కార్యాలయంలో కోదాడ మున్సీపాలిటీ, బాలాజీనగర్‌కి చెందిన గంట అంజయ్య అనే లారీ డ్రైవర్ యాక్సిడెంట్‌లో మరణించినందున వారికి లేబర్ ఇన్సూరెన్స్ ద్వారా గంట అంజయ్య భార్య రాజ్యంకి 2.0లక్షల చెక్‌ని, కుమారుడు రామరాజుకి 1.10లక్షల చెక్‌ని, కుమార్తె మణికంఠకి 3.0 లక్షల చెక్, మొత్తం రూ.6.10 విలువ గల 3 చెక్‌లను కలెక్టర్ కుటుంబ సభ్యులకు అందజేశారు. తెలంగాణ భవన నిర్మాణ కార్మికుల చట్టంపై పలు వివరాలను కలెక్టర్ అధికారులను అడిగారు. అంతకుముందు కలెక్టరేట్‌లోని సిబ్బంది అందరు తప్పకుండా ఉదయం, సాయంత్రం బయోమెట్రిక్ ద్వారా హాజరుని నమోదు చేసుకోవాలని,

# డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

విద్యార్థులు వివిధ పోటీల్లో ప్రతిభను చాటుకునేందుకు ప్రభుత్వము పలు రకాల పోటీలను నిర్వహిస్తుంది. మండల స్థాయి మొదలుకొని జాతీయ స్థాయి వరకు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను చాటేందుకు పోటీలు నిర్వహించడం సర్వసాధారణం. క్రీడలలో పాటు వ్యాసరచన, డిబేట్,



2 లో..

- -దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం
- -ఈనెల 17 తుది గడువు
- -జోనల్, రాష్ట్ర, జాతీయస్థాయిలో బహుమతులు
- -ఉమ్మడి నల్గొండ జిల్లాలో 75 డిగ్రీ కళాశాలలు
- -ఆంగ్లం, హిందీ బాషల్లో పోటీలు

## నల్లగొండను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలి




2 లో..

**-ఎస్పి శరత్‌చంద్రపవార్**

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలని ఎస్పి శరత్‌చంద్రపవార్ పిలుపునిచ్చారు. మిషన్ పరివర్తన్ కార్యక్రమంలోభాగంగా మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన సుమారు 130 మందికి గురువారం కౌన్సిలింగ్ స్థానిక లక్ష్మీకళ్యాణమండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్ తదితర మాదకద్రవ్యాలు తీసుకోవడం వల్ల తీవ్ర దుష్పరిణామలు ఎదుర్కోవాల్సి వస్తుందని, జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్‌లో మాదకద్రవ్యాల టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, ప్రతి రోజూ డ్రంక్ అండ్‌డ్రైవ్ తరహాలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ఒక్క సారి గంజాయి, ఇతర మత్తు పదార్థాలు సేవిస్తే 6నెలల వరకుదీని ప్రభావం శరీరంలో ఉంటుందన్నారు. కౌన్సిలింగ్ తర్వాత మాదక ద్రవ్యాలు సేవించి పట్టుబడితే 6నెలల జైలు శిక్ష పడుతుందన్నారు. మాదకద్రవ్యాలు అమ్మిన, సరఫరా చేసినా డయల్ 100 లేదా సెల్: 8712670266

# వస్తున్నాం.. సర్దుకోండి

**(మొదటి పేజీ తరువాయి..)**

సిట్టింగ్ నిర్వహకులపై కొరడా ఝులిపించాల్సిన ఆబ్కారీ శాఖ దృష్టి సారించడం లేదన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా ... మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్‌షాపులను శాశ్వతంగా నిరోధించడంతో పాటు అక్రమ మద్యాన్ని అమ్మే వ్యాపారస్తులు ఏ స్థాయిలో ఉన్నా ఉపేక్షించకుండా ఉక్కుపాదం మోపాలని సాక్షాత్తు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఏకంగా ఎక్సైజ్ అధికారులను పిలిపించి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. యాదాద్రి జిల్లా పరిధిలోని మునుగోడు నియోజకవర్గంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవనం గడపడంతోపాటు కల్తీ మద్యం విక్రయాల పట్ల ఆరోగ్యం దెబ్బతినకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత శాఖ అధికారులకు స్పష్టంగా ఆదేశిస్తున్నా యాదాద్రి జిల్లాలో మాత్రం రోజురోజుకు పుట్టగొడుగుల్లా బెల్ట్‌షాపులు పుట్టుకొస్తూనే ఉన్నాయి. జిల్లా పరిదిలోని మోత్కూరు, అడ్డగూడూరు, ఆలేరు, రాజాపేట, యాదగిరిగుట్ట, తుర్కపల్లి, భువనగిరి, రామన్నపేట మండలాల్లో పరిధిలో బెల్ట్‌షాపులను నిర్వహిస్తూ మద్యాన్ని కల్తీ చేస్తూ అమాయక ప్రజలకు అంట కడుతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఏ బెల్ట్‌షాపులను చూసినా వేలాది రూపాయలు విలువ చేసే మద్యం నిల్వలు ఉన్నప్పటికి వాటిని నిరోధించాల్సిన ఎక్సైజ్‌శాఖలో పనిచేసే కొంతమంది సిబ్బంది స్థానిక వైన్‌షాపుల నుంచి నెలవారీ మామూళ్ళు స్వీకరిస్తుండడంతో తాము ఎలా దాడులు చేస్తామంటూ బాహటంగానే చర్చించుకుంటుండడం గమనార్హం. జిల్లా నడిబొడ్డునే హైవేలకు సమీపంలోని అనధికారికంగా సిట్టింగ్‌లను నిర్వహిస్తుండడంతో మద్యం ప్రియకులు దారిన పోయే ప్రయాణికుల పట్ల అనభ్యకరంగా ప్రవర్తిస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు. పర్మిట్ రూంలు ఉన్నా ఆరుబయటనే సిట్టింగ్‌లను కొనసాగిస్తుండడంతో తరుచూ వివాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇదిలా ఉండగా ... బెల్ట్‌షాపుల్లో అమ్మే మద్యం అమ్మకాల్లో ఏది అసలిదో ...? ఏది కల్తీదో గుర్తు పట్టలేని స్థితిలో మద్యం అమ్మకాలను యద్ధేశ్చగా కొనసాగిస్తున్న కనీసం ఇటువంటి షాపులపై ఎక్సైజ్ శాఖ దాడులు చేసిన పాపాన పోలేదు. ఏ పల్లెల్లో చూసినా, ఏ గల్లీలో చేసినా బెల్ట్‌షాపుల దందాలే కళ్ళకు కట్టినట్లు కనిపిస్తున్నా సిండికేట్‌గా మారి కొంతమంది వైన్‌షాపుల నిర్వహకుల నుంచి అందిన కాడికి ఆబ్కారీ శాఖలో కొంతమంది సిబ్బంది, అధికారులు మామూళ్ల దండుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

కాగా దాడులు చేయడానికి రాష్ట్ర స్థాయి ఎక్సైజ్ అధికారులు గోప్యత ప్రదర్శించాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికి జిల్లా పరిదిలో పనిచేసే టాస్క్‌ఫోర్స్ బృందంలోని కొంతమంది సిబ్బంది ఏ మండలంలో దాడులు చేయడానికి వెళ్తున్నారో ఆ మండల పరిధిలోని వైన్‌షాపు నిర్వహకులకు సమాచారం ఇచ్చి వెళ్తుండడంతో ఆ శాఖ పనితీరుపై స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు.

ప్రజల ఆరోగ్యాన్ని పీల్చిపిప్పిచేస్తున్న బెల్ట్‌షాపుల్లో అమ్మే కల్తీ మద్యాన్ని నిరోధించడానికి ఎక్సైజ్ శాఖ నిష్పక్షపాతంగా దాడులు చేసి ప్రజల ఆరోగ్యాన్ని ఎలా కాపాడి నిబంధనలను విస్మరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అనధికారిక సిట్టింగ్‌ల నిర్వహకులపై ఏ మేరకు కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.

## డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు

**(మొదటి పేజీ తరువాయి..)**

క్విజ్ తదితర పోటీలను నిర్వహిస్తూ వారిలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీస్తున్నారు. ఎంతోమంది రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగి బహుమతులను సైతం సాధించారు. గ్రామాలకు, రాష్ట్రాలకు, దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే పోటీ పరీక్షల్లో విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకుగాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించేందుకు ముందుకొచ్చింది. ఆన్లైన్‌లో క్విజ్ పోటీలను నిర్వహించేందుకు నిర్ణయించింది. దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ఈనెల 17 వరకు దరఖాస్తులు ఆన్లైన్‌లో చేసుకునే అవకాశం కల్పించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 90వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. ఈనెల 19 నంచి 21 వరకు ఉదయం తొమ్మిది గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఆన్లైన్‌లో పోటీలు నిర్వహిస్తారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 11 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. రెండు ఎయిడెడ్ కళాశాలలు ఉన్నాయి. 62 ప్రైవేట్ కలాశాలలు ఉన్నాయి. ఆయా కళాశాలలో 32వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. రిజర్వ్ బ్యాంకు విధులు, ఆర్థిక వ్యవస్థ తదితర అంశాలపై అవగాహనతో పాటు ఇటీవల కాలంలో డిజిటల్ లావాదేవీలు పెరిగిన నేపథ్యంలో అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. బాధ్యతాయుత వినియోగాన్ని ప్రోత్సహించనున్నారు. 2024 సెప్టెంబర్ ఒకటి నాటికి 25 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండి ఏదైనా కళాశాలలో డిగ్రీ చదువుతున్న వారు పోటీల్లో పాల్గొనవచ్చు. వెబ్ సైట్‌ను కూడా అందుబాటులో ఉంచారు. పరిమితి లేకుండా ఒక్కొక్క కళాశాల నుంచి ఎంతమంది విద్యార్థులైన ఆన్లైన్‌లో పోటీల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. ఒక బృందానికి కనీసం ఇద్దరూ ఉండాల్సి వస్తుంది. నాలుగు దశల్లో పోటీలు జరుగుతాయి. ముందుగా జిల్లా స్థాయిలో ఆన్లైన్‌లో పోటీలు ప్రారంభిస్తారు. రాష్ట్ర, జోనల్, జాతీయ స్థాయిలో పోటీలు జరుగుతాయి. ఆంగ్లము, హిందీ భాషలో పోటీలు నిర్వహిస్తారు. క్రీడలు, చరిత్ర, సాహిత్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, కరెంట్ అఫైర్స్, క్రీడలు, చరిత్ర, సాహిత్యం, సైన్స్ అండ్ టెక్నాలజీ, కరెంట్ అఫైర్స్, డిజిటల్ కరెన్సీ తదితర అంశాలపై ప్రశ్నలు ఉంటాయి. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేస్తారు.

రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి రూ.2లక్షలు, ద్వితీయ బహుమతి రూ.1,50,000, తృతీయ బహుమతి రూ.లక్ష అందజేస్తారు. జోనల్ స్థాయిలో ప్రథమ బహుమతి రూ.5లక్షలు, ద్వితీయ బహుమతి 4 లక్షలు, తృతీయ బహుమతి రూ.3 లక్షలు అందజేస్తారు. జాతీయస్తాయిలో ప్రథమ బహుమతి రూ.10లక్షలు, ద్వితీయ బహుమతి రూ.8లక్షలు, తృతీయ బహుమతి రూ.6లక్షలు అందజేస్తారు. విద్యార్థులకు పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకుంటే పెద్ద మొత్తంలో నగదు బహుమతులను ఈ పొందవచ్చు. ఈ మేరకు ఆయా కళాశాలలకు సమాచారము ఇవ్వడంతో ప్రిన్సిపాల్, లెక్చరర్స్ విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

## హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్

**చిట్యాల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

విజయవాడలో వరద సహాయక చర్యల్లో పాల్గొన్న ఇండియన్ ఎయిర్ ఫోర్స్ కు చెందిన హెలికాప్టర్ హాకింపేటకు వెళుతూ మార్గమధ్యంలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో చిట్యాల శివారులోని వ్యవసాయ పొలాలలో అకస్మాత్తుగా ల్యాండింగ్ అయింది. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చెందిన హెలికాప్టర్లో ప్రయాణ సమయంలోనే సాంకేతిక సమస్యల ను గుర్తించిన పైలెట్ అప్రమత్తమై అత్యవ సరంగా ల్యాండ్‌చేశారు. వారం క్రితం విజయవాడలో వరద బాధితుల కోసం సహాయచర్యలకు హెలికాప్టర్ వెళ్లింది. అనంతరం సహాయక చర్యలు ముగించుకుని హైదరాబాద్ హకీంపేట తిరిగి వెళ్తుతున్న రెండు హెలికాప్టర్‌లో ఒకటి సాంకేతికలోపం రావడంతో పైలెట్ హెలికాప్టర్‌ని అత్యవసర ల్యాండ్ చేశారు. హెలికాప్టర్‌ని రిపేర్ చేయడానికి హకీంపేట్ ఎయిర్ క్యాంపు నుండి టెక్నీషియన్ బృందం మరో హెలికాప్టర్ తో ఘటన స్థలానికి చేరుకున్నారు. హెలికాప్టర్ లో తలెత్తిన సమస్య ను పరిశీలించి మరమ్మత్తులు చేపట్టారు.¯ వాలికాప్టర్ వ్యవసాయ పొలంలో దిగడంతో స్థానిక రైతులు హెలికాప్టర్ ముందు ఫోటోలు దిగారు. పొలాల్లోకి హెలికాప్టర్ దిగిందన్న సమాచారంతో స్థానికులు భారీ సంఖ్యలో రావడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ప్రశాంత వాతావరణంలో గణపతి ఉత్సవాలు జరుపుకోవాలి

**-ఉత్సవ కమిటీ నిర్వహకులు అన్ని శాఖల అనుమతులు పొందాలి**

**-బాణాసంచా, డీజేలకు అనుమతి లేదు**

**-ఉత్సవ కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలి**

**ప్రభాతవార్త, సూర్యాపేట :**

ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు గణేష్ మండపాల ఏర్పాట్లు గణేష్ విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పీ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా శాంతి, సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశం నందు జిల్లా కలెక్టర్ హాజరై మాట్లాడారు. భద్రతాపరంగా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ సంపత్‌సింగ్, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ సూచనలు, సలహాలను అందించారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ నిమజ్జన ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, అగ్నిమాపక, విద్యుత్, ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులతో సంప్రదించి వారికి సహకరించిన భక్తులకు గాని, వినాయక మండలి ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు కానీ ఇబ్బందులకు కలుగకుండా సమన్వయంతో పనిచేసి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేటట్లు చూడాలని అన్నారు. జిల్లాలోని మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులతో కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని, గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పనిసరిగా విద్యుత్ శాఖ నుంచి అనుమతి తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలపై విద్యుత్ అధికారులు మండపాల్లో 24 గంటలు ఆడిట్ నిర్వహించాలని, విద్యుత్ తీగల తగలకుండా ఎత్తు తక్కువగా ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని, మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీసు శాఖ అనుమతి తీసుకోవాలని అన్నారు. గణేష్ నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధమైనందున నిమజ్జన ప్రదేశాలకు వెళ్ళే వాహనాలకు రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించవద్దని, పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతిని పూజించాలని, రసాయనాలు, లాసరా వాటితో చేసే విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని, కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతులు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశం నందు అన్ని పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల నుంచి మతాల పెద్దలు హాఫీజ్‌లకీల్, ఫఖ్రుద్దీన్, మజహర్, కురుముద్దీన్, అబ్దుల్లా, జలీల్, జాని, నన్నేసాబ్, అంజద్‌అలీ, రియాజుద్దీన్, ఉత్సవ కమిటీల వారు రుక్మారావు, చకిలం రాజేశ్వరరావు, రమేష్, కక్కిరేని శ్రీనివాస్, పౌరులు ఉన్నారు. అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీలు, సూర్యాపేట ఆర్డీవో, సీఐలు, ఎస్సైలు, విద్యుత్ శాఖ, రెవెన్యూ, మున్సిపల్, ఫైర్, ఫిషరీష్ మొదలగు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## చిన్న సినిమాలకు ప్రోత్సాహం కల్పిస్తాం

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

చిన్న సినిమాలను ప్రోత్సహించి కొత్త డైరెక్టర్లు, ప్రోడ్యూసర్లు, నటీనటులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, సినీపరిశ్రమ అభివృద్ధికి తన సహాయసహకారాలు అందిస్తానని తెలంగాణ రాష్ట్ర రోడ్డు మరియు భవనాలు, సినిమాటోగ్రఫి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. గురువారం చెర్వుగట్టుకు చెందిన రేగట్టె లింగారెడ్డి నిర్మాత మరియు దర్శకత్వం వహించిన శ్రీ రామలింగేశ్వర ఆర్ట్స్ బ్యానర్‌పై రూపొందిన "మీకు ఇష్టమైతే రేపే పెళ్ళి" చిత్రాన్ని స్థానిక శాసన సభ్యులు వేముల వీరేశంతో కలిసి నార్కట్‌పల్లి వివేరా హోటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విడుదల చేసి చిత్ర యునిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మన మండలానికి చెందిన వారు సినీ పరిశ్రమలో రాణించడం ఎంతో అభినందనీయమని అన్నారు. బండారు దానయ్య కవి రచించి, స్వరపరిచిన చిత్రంలో నూతన నటీనటులు ఆదిత్య ఓం, రాహుల్, రోహిణి, అంజనా శ్రీనివాస్‌లు హీరో హీరోయిన్లుగా నటిస్తుండగా పోసాని, సుమన్, జబర్దస్త్ టీం కూడా ఇందులో నటించారు. థియేటర్లు సరిగా లేకపోవడంతో అధైర్యపడకుండా ఓటిటిల ద్వారా తమ సినిమాలను ప్రదర్శించడానికి వీలుగా అన్ని సదుపాయాలను కల్పిస్తానని, మరే ఇతర అవసరాలకైనా తనను సంప్రదించవచ్చని కోమటిరెడ్డి తెలిపారు. అదే విధంగా రాచకొండలో ఫార్మాసిటీతో పాటు నూతన ఫిల్మ్‌సిటీని కూడా ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రితో చర్చించినట్లు, త్వరలో దీనిపై వివరణ ఇస్తామని ఆయన తెలిపారు. లక్షల కోట్లు పెట్టి భారీ బడ్జెట్‌లతో సినిమాలను నిర్మిస్తున్న పోటీ ప్రపంచంలో సామాన్య వక్తిగా తన జీవితాన్ని కొనసాగిస్తూనే ఇంతటి విజయాన్ని సాధించి ఒక చిత్రానికిఇ నిర్మాతగా, దర్శకునిగా తన ప్రతిభను చాటుకున్న రేగట్టె లింగారెడ్డిని ప్రత్యేకంగా అభినందించి తనతో పాటు గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సభ్యులు కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సమెల్, మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, వడ్డె భూపాల్ రెడ్డి, రేగట్టె నవీన్ రెడ్డి, నేతగాని కృష్ణ, వారాల రమేష్, గడుసు శశిధర్ రెడ్డి, కొమ్మనబోయిన మల్లేష్, కల్లూరి శ్రీను, పున్నం రాజు, కొంపెల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అయోమయంలో పంట నష్టపోయిన వరద బాధిత రైతులు

**(మొదటి పేజీ తరువాయి..)**

భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటించి చెరువు కట్టలను పరిశీలించి రైతులను అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా రెండు రోజుల నుండి పంట నష్టపోయిన రైతులు దరఖాస్తులు ఇవ్వాలని, వరదకు గురైన పంట పొవద్ద ఫొటోలు దిగి దరఖాస్తు పారాలు, ఆధార్ కార్డు జిరాక్స్, వివిధ గుర్తింపు కార్డులను జతచేసి కొందరు రైతు వేదికల వద్దకు, కొందరు వ్యవసాయ కార్యాలయాల వద్దకు క్యూలు కడుతున్నారు. దరఖాస్తులు ప్రభుత్వం తీసుకోమంటే తీసుకుంటున్నారా, వ్యవసాయ అధికారులు ప్రభుత్వ సూచనల మేరకే దరఖాస్తులు తీసుకుంటున్నారా, లేక రైతులు ఇస్తున్నారు అని తీసుకుంటున్నారా అని తెలియక కొందరు రైతులు ఆయోమయానికి గురవుతున్నారు. ఫొటోలు, జిరాక్స్‌లు, మొత్తం రూ.200 నుండి 300 వరకు ఖర్చు అవుతుంది. వాస్తవవంగా వ్యవసాయాధికారుల నుండి నేటి వరకు ఎటువంటి ప్రకటన రాలేదు. వ్యవసాయాధికారులు రైతులకు కనీసం సూచన కూడా చేయడం లేదు. రైతులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయాలను చూసి వివిధ రకాలుగా కొందరు దరఖాస్తులు, కొందరు ఎక్కడి వారే తెలియక అయోమయానికి గురవుతున్నారు. ఇంత జరుగుతునా వ్యవసాయాధికారి మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పదించి రైతులకు ఖచ్చితమైన సమాచారం ఇవ్వాలనిపలువురు కోరుతున్నారు.

## బయోమెట్రిక్ హాజరును తనిఖీ చేసిన కలెక్టర్

సిబ్బంది రోజు వారి హాజరు వివరాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే రైతు రుణ మాఫీపై రైతుల సందేహాలు తీర్చుటకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ని పరిశీలించి రోజు వారి కాల్స్ వివరాలను అడిగి తెలుసుకొని రైతులు ఫోన్ చేస్తే సంబంధిత మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ కమిషనర్ జగదీష్ కుమార్, సందీప్, విజయలక్ష్మి, అర్షద్, శ్రీనివాస్, షరీఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాలి

కోరారు. అనంతరం మానసిక వైద్యులు డాక్టర్ విజయ్‌కుమార్ అధ్వర్యంలో పునర్వ్యవస్థీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు బానిసగా మారకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలను యువతతోపాటు వారి తల్లిదండ్రులకు వివరించారు. అరోగ్య సమస్యలతో పాటు కుటుంబ సభ్యులు చట్టపరంగా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తాయనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి రాములునాయక్, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్‌రాజు, సిఐలునాగార్జున, కరుణాకర్, వీరబాబు, జనార్థన్, ఎస్ఐలు కృష్ణయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్దలతో నిర్వహించుకోవాలి

: తహశీల్దార్ శ్రీధర్, సిఐ ప్రభాకర్‌రెడ్డి

**బీబీనగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** గణేష్ ఉత్సవాలను భక్తి శ్రద్దలతో నిర్వహించు కోవాలని తహశీల్దార్ శ్రీధర్, సిఐ ప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం శాంతి కమిటీ, యువజన సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. గణేషుని మండపాల ఏర్పాటు కోసం నిర్వాహకులు పోలీసులు రూపొందించిన ఆన్‌లైన్ లింకు ద్వారా తప్పనిసరిగ్గా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందుకెళ్లాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. ఈ నెల 7 నుంచి ప్రారంభమయ్యే గణపతి ఉత్సవాలను శాంతి యుతంగా జరుపుకోవాలన్నారు. మండపాల ఏర్పాటు, మండపాల ఏర్పాటు చేసేవారు విద్యుత్ శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి చర్యలకు పాల్పడవద్దని వారు తెలిపారు. గణేషుని మండపాలకు చేర్చేటప్పుడు గణేష్ నిమజ్జనం కార్యర్కమాల్లో తప్పని సరిగ్గా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద శోభాయాత్ర సమయంలో డిజెలు పెట్టవద్దని సూచించారు. అధిక వర్షాలు కురుస్తున్నందున మండపాల ఏర్పాటులో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ సరఫరా చేయనున్నందున మండపాల వివరాలను ట్రాన్స్‌కో



అధికారులకు అందించి విద్యుత్ కనెక్షన్ చేసుకోవాలన్నారు. నిర్వాహకులు సిసి కెమరాల ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద నిర్వాహకులు రాత్రి వేళల్లో తప్పనిసరిగ్గా ఉండాలని సూచించారు. ప్రశాంతతతకు భంగం కలిగిస్తూ అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. వేడుకలను ప్రశాంతంగా జరిగేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ ఎన్.రమేష్, ఎఈ మనోహర్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈఈ శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, యువజన సంఘాల సభ్యులు తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## అత్యాచార నిందితుని కఠినంగా శిక్షించాలి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

కోమరంభీమ్ అసిఫాబాద్ జిల్లాలో అదివాసం మహిళపై అత్యాచారం చేసిన నిందితుడు మగ్ధూమ్‌ని కఠినంగాశిక్షించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వర్షిత్‌రెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలోఅయన మాట్లాడుతూ రాఖికట్టి వస్తున్న మహిళపై అటోడ్రైవర్ చేసిన అఘాత్యం అమానవీయమని, నిందితుడు గతంలో ఇదేతరహా చర్యలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. కొందరు మతోన్మాధులు హిందు మహిళలను టార్గెట్ చేస్తున్నారని ఇలాంటి చర్యలనుప్రభుత్వం అణిచివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తమ్మలపల్లి హన్మంతరెడ్డి,పెద్దబోయిన వెంకటరమణయాదవ్, నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, పోతేపాక సాంబయ్య, సత్యప్రసాద్, పురుషోత్తంరెడ్డి,భరత్, అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బొలేరో వాహనం ఢీకొని 11గొర్రెలు మృతి

పెద్దవూర, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:



బోలేరో వాహనం ఢీకొని 11గొర్రెలు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం బాధిత రైతులు సూర్యాపేట జిల్లా ఇమాంపేటకి చెందిన వారని తెలిపారు. నగిరే గంగరాజు ఇంకా ఐదు మంది రైతులు ఉన్నారని తెలిపారు. సాయంత్ర ఏడు గంటల ప్రాంతంలో పెద్దవూర నుండి పోతునూరు వైపు గొర్రెల మంద తోలుకొని పోతుండగా సంగారం స్టేజీ దాటిన తరువాత కొద్ది దూరంలో మల్లేపల్లి వైపు నుండి పెద్దవూర వస్తున్న బొలేరో అతివేగంగా అజాగ్రత్తగా నడిపి గొర్రెల మందను నిర్లక్ష్యంగా ఢీకొట్టగా 11 మృతి చెందినట్లు తెలిపారు. ఇంకా కొన్ని గొర్రెలకు గాయాలైనట్లు తెలిపారు. ఇంకా కొన్ని చనిపోయే అవకాశం ఉందని తెలిపారు. ఎస్ఐ వీరబాబు, కానిస్టేబుల్ హరిలాల్, రాజులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బాధితుల నుండి దరఖాస్తు తీసుకొని కేసు నమోదు చేస్తామని ఎస్ఐ తెలిపారు.

# అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్డును పూర్తి చేయాలి



చౌటుప్పల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని మార్కండేయ దేవాలయం నుంచి వలిగొండ రోడ్డు వరకు అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్డును బిటి రోడ్డుగా నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని, ఆర్డిఓ కార్యాలయం సమీపంలో మోడల్ స్కూల్‌కు వెళ్లే దారిలో కల్వర్టు నిర్మాణం చేపట్టాలని కోరుతూ బిజెపి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు విన్న వించారు. రోడ్డు నిర్మాణ పనులు అసంపూర్తిగా వదిలివేయడంతో ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. అనంతరం నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి నర్సింహారెడ్డిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడి డ్డి, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి, దాసోజు భిక్షమాచారి, ముత్యాల భూపాల్‌రెడ్డి, కాసుల వెంకటేశం, కడారి ఐలయ్య, నల్ల శివప్రసాద్, ఉప్కాగుల నాగరాజు, తూర్పునూరి లక్ష్మణ్, దిండు భాస్కర్, వంశీ, గోశిక ధనుంజయ్య, బత్తుల రాజేందర్, చిన్నగోని శివప్రసాద్; దూసరి శివసాయి, కంచర్ల నాగరాజు తదితరులున్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాదారణ కాన్పుల సంఖ్యను పెంచాలి : డా॥యశోద

చౌటుప్పల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ప్రభుత్వ ఆస్పత్రుల్లో సాదారణ డెలివరీలు పెంచేలా ప్రతి వైద్య అధికారి, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఇంచార్జీ వైద్య , ఆరోగ్యశాఖా అధికారి డా॥యశోద అన్నారు. స్థానిక ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలోని సూపర్ వైసర్స్, ఎంపిహెచ్ఎ, ఆశా కార్యకర్తలకు ఇన్సిట్యూషనల్ డెలివరీలు, నార్మల్ డెలివరీలను పెంచాలని, అడాల్డ్ బిసిబి వ్యాక్సిన్ సర్వేను సక్రమంగా నిర్వ హించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిర్వ హించిన అవగాహన సదస్సులో ఆమె గురువారం ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. వైద్యులకు ప్రతి రోజు ఫివర్ సర్వే నిర్వహించాలని,



సివియర్ అక్యూట్‌మాల్, న్యూట్రిషన్, మెదరేట్ ఆక్యూట్ మాల్ న్యూట్రిషన్, నిర్మూలించాలని ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో పిఓఎన్‌సిడి డా॥ఎం.సుమన్ కల్యాణ్, డా॥కాంటం రాజు, డా॥ సంపత్‌కుమార్, హెచ్ఈ వసంత, ఎస్‌యుఓ మధుమోహన్, హెచ్ఈఓలు సత్యనారాయణ, ఇస్తారి, పిహెచ్ఎన్ శశికళ, ఝాన్సీ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వృత్తుల్లో కెల్ల ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది : ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్

చౌటుప్పల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

అన్ని వృత్తుల్లో కెల్ల ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ విజయ్ మోహన్ అన్నారు. స్థానిక ప్రతిభ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గురువారం గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీమ ద్వారా క్రమశిక్షణ, భూమి ద్వారా ఓర్పు, చెట్టు ద్వారా ఎదగడం, సుగుణాలు మాత్రం ఉపాధ్యా యుడి ద్వారానే సొంతమవుతాయన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌర వించాలని ఉపాధ్యాయుల గొప్పతనాన్ని, డా॥సర్వేపల్లి రాధాకిషన్ ఔనత్యాన్ని వర్ణించి విద్యార్థులు ఎల్లప్పుడూ ఉపాధ్యాయులకు మర్యాద పూర్వకంగా నేర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ సిలివేరు శ్రీనివాస్ విశ్రాంత ఉపాధ్యాయులైన బాతరాజు అంజయ్య, కానుగు వెంకటయ్యలను ఘనంగా సత్కరించారు. ఈ కార్య క్రమంలో కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, అధ్యాపకులు బి.పూజ, సిహెచ్. యువరాజు, డి.పూజ, బి.శ్వేత, ఎస్.జాన్, డి.సంధ్య తదితరులున్నారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డుకు ఎంపికైన పుట్టపాక వాసి శిరీష

సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన సిహెచ్.శిరీష ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అందించే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ప్రస్తుతం శిరీష గట్టుప్పల్ మండలం లోని కాశవారిగూడెం ప్రభుత్వ పాఠశాలలో ఎస్‌టిజి ఉపాధ్యాయు రాలిగా విధులు నిర్వహిస్తున్నారు. తరగతి గదిలో విద్యార్థులకు బోధనలో మెలుకువలు విద్యార్థుల చదువు పట్ల ఆసక్తిని కలిగిస్తూ విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేయడమే తన లక్ష్యంగా పెట్టుకున్నారని శిరీష తెలిపారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## అంగన్‌వాడి పిల్లలు ఉపాధ్యాయులుగా మారిన వేళ

బీబీనగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



ఉన్నత పాఠశాలలు, ప్రాధమికోన్నత, ప్రాధమిక పాఠశాలల్లో స్వయం స్వపరిపాలన దినోత్సవం జరుపుకుని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారిన సంఘటనలు చూసాము కానీ ఒక అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు ఉపాధ్యాయులుగా మారిన తీరు ప్రగామస్తుల ప్రశంసలు పొందారు. గురు పూజోత్సవం సందర్భంగా మండలం లోని రాయరావుపేట గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం టీచర్ లక్ష్మి వినూత్నంగా ఆలోచించి చిన్న పిలలచే ఉపాధ్యాయుని పాత్రను పోషిస్తే ఎలా ఉంటుందని ఆలోచనతో పిల్లలను ఉపాధ్యాయులుగా తయారు చేసి పిల్లలకు పాఠాలు నేరించారు. ఈ వీడియో గ్రామంలోని సామాజిక మాధ్యమాలల్లో పెట్టడంతో అందరూ ప్రశంసించారు.

## బీజేపీ సభ్యత్వ నమోదు

నడిగూడెం,సెప్టెంబర్05, (ప్రభాతవార్త :



మండలంలోని రత్నవరం గ్రామంలో బీజేపీ సభ్యత్వ నమోదును గురువారం ప్రారంభించారు. బీజేపీ రాష్ట్ర నాయకురాలు బండారు కవిత అమరేందర్‌రెడ్డి సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీలో భాగస్వాములు కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. పార్టీని బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్, నాయకులు శ్రీనివాసరెడ్డి, బండారు శోభారాణి, మేకల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నడిగూడెం,సెప్టెంబర్05, (ప్రభాతవార్త :




స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం డా.సర్వేపల్లి రాధా కృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలను కూడా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సీ.హెచ్.వాణి, జూనియర్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ షేక్ జానిపాషా, రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. సమాజంలో గురువుల పాత్రను విద్యార్థులకు తెలియజేశారు. ఉపాధ్యాయులను ఉపయోగించుకుని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలు ఆదర్శం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, లెక్చరర్‌లు పాల్గొన్నారు.

## ఫార్మషన్ రోడ్డు ఏర్పాటు చేయుటకు సమీక్ష సమావేశం

మునగాల (ప్రభాతవార్త:



మండల పరిధిలోని తాడ్వాయి గురప్ప వాగు ఫార్మేషన్ రోడ్డు తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ.. ఇటీవల కురుస్తున్న వర్షాలకు తాడ్వాయి గురప్ప వాగుపై నిర్మించిన ఫార్మషన్ రోడ్డు నీటి ప్రవాహానికి కొట్టకపోవడంతో సమాచారం తెలుసుకున్న కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి రెడ్డి బుధవారం రాత్రి గురప్ప వాగు పరిశీలించారన్నారు. అనంతరం వెంటనే ఫార్మషన్ రోడ్డు పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఆర్ అండ్ బి, పిఆర్ఎఈ, విద్యుత్ అధికారులతో పాటు మాజీ వైస్ ఎంపీపీ కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, వేనేపల్లి వీరబాబుతో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు చెప్పారు.

## గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలి

నడిగూడెం,సెప్టెంబర్05, (ప్రభాతవార్త :

ఈ నెల 7న వినాయక చవితి సందర్భంగా గణేష్ విగ్రహాలు, మండపాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలని నడిగూడెం ఎస్సై అజయ్‌కుమార్ కోరారు. సోదరభావంతో సామరస్యంతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని పరిశీలించిన అనంతరం అనుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. మండపాల వద్ద కమిటీ సభ్యులు అందుబాటులో ఉండాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరిగినా ఉత్సవ కమిటీ సభ్యులే బాధ్యత వహించాలన్నారు. మండపాల ఏర్పాటుకు నాణ్యమైన సామాగ్రి ఉపయోగించాలని అన్నారు. మండపాలు రహదారులపై ఏర్పాటు చేయవద్దని అన్నారు. డీజేలకు, బాణాసంచాకు అనుమతి లేదని ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

నడిగూడెం, సెప్టెంబర్ 4, (ప్రభాతవార్త:



మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రమాదకరంగా తయారయింది. రెండు స్తంభాల మధ్య ప్రమాదకరంగా ఉంది. కాంక్రీట్ దెబ్బతింది. వైర్లు తెగితే పక్కనున్న ఇంటి మీద ట్రాన్స్ఫార్మర్ పడే అవకాశం నెలకొంది. ట్రాన్స్ఫార్మర్ నుండి గ్రామంలోని పలు ఇళ్లకు విద్యుత్తు సరఫరా అవుతుంది. ప్రమాదం జరిగితే విద్యుత్ సరఫరా నిలిచిపోయే అవకాశం ఉంది. అధికారులు స్పందించి ప్రమాదం చోటు చేసుకోక ముందే ట్రాన్స్ఫార్మర్‌ను మరోచోట ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ప్రతి ఒక్కరికి ఉపాధ్యాయుడే మార్గదర్శకుడు

మునగాల (ప్రభాతవార్త:




ప్రతి ఒక్కరికి ఉపాధ్యాయుడే మార్గదర్శకుడు అని న్యూ ప్రజ్ఞ స్కూల్ కరస్పాండెంట్ కాంచాని పుష్పలత కృష్ణమూర్తి అన్నారు. స్థానిక న్యూ ప్రజ్ఞ హై స్కూల్‌లో గురుపూజోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అన్ని రంగాల్లో వ్యక్తులను రాణించ గలిగిన శక్తి ఒక ఉపాధ్యాయుని చేతులనే ఉంటుందన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని దాంతోపాటు గుర్తింపులో కూడా సాటి లేనిది అన్నారు. ఉపాధ్యాయునికి నిజమైన సంతృప్తి విద్యార్థి ఉన్నత శిఖరాల అధిరోహించి ఉన్నప్పుడే మొట్టమొదటిగా సంతోషపడతాడు అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలల సకారం చేసే విధంగా విద్యాభ్యసించాలన్నారు. అనంతరం పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించిన ఎస్.ఆంజనేయులు, వి.యాదగిరి రెడ్డి, జి.సృజన, వి.జ్యోతిలను పాఠశాల కరస్పాండెంట్ కాంచాని పుష్పలత కృష్ణమూర్తి, పూలమాలతో శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నాగార్జునసాగర్ 05 (ప్రభాతవార్త

సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం సాగర్ హిల్ కాలనీ న్యూ కిడ్స్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. అనంతరం ఉపాధ్యాయులందరిని విద్యార్థులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నరసింహ, ఉపాధ్యాయులు నాగరాజు, మంగాదేవి, హుస్సేన్‌బి, హసీనా, మల్లికా, నిహారిక, పాపమ్మ, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా కన్వీనర్‌గా ఎన్నిక

నడిగూడెం,సెప్టెంబర్05, (ప్రభాతవార్త :



జన విజ్ఞాన వేదిక సోషల్ మీడియా సూర్యాపేట జిల్లా కన్వీనర్‌గా మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన ఏనుగుల వీరాంజనేయులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ముందుకు దూసుకుపోతున్నప్పటికి నేటికి గ్రామీణ ప్రాంతాలలో మూఢ నమ్మకాలు యద్దేశ్చగా కొనసాగుతున్నాయని అన్నారు. చేతబడుల పేరుతో దాడులు జరుగుతున్నాయని అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల డివిజన్ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటు చేసి సదస్సులు నిర్వహించి మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాటాలు సాగిస్తామని అన్నారు.

## నష్టపరిహారం చెల్లించాలి

నడిగూడెం,సెప్టెంబర్05, (ప్రభాతవార్త :

మండలంలోని కాగితరామచంద్రాపురం సమీపాన సాగర్ ఎడమ కాలువకు రెండు చోట్ల గండ్లు పడి 300ల ఎకరాలు నీటిపాలు అయినందున జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం మంజూరు చేయాలని కోదాడ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, సోషల్ మీడియా, బీజేపీ సీనియర్ నాయకులు వంగవీటి శ్రీనివాసరావు, బొలిశెట్టి కృష్ణయ్య కోరారు. ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గండ్లు పడ్డాయన్నారు. ముందు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం సంభవించేది కాదని అన్నారు. అధికారులకు రైతులు హెచ్చరించినప్పటికి ఫలితం లేకుండా పోయిందన్నారు. అధికారులు జాప్యం చేయకుండా జరిగిన నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి పరిహారం మంజూరయ్యేలా చూడాలన్నారు.

## ఇసుక మేట వేసిన పొలాలను పరిశీలించిన ఏడిఏ

మునగాల (ప్రభాతవార్త:



అధిక వర్షాలకు ఇసుక మేటలు వేసిన వరి పొలాలను కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు డి.ఎల్లయ్య పరిశీలించారు. గురువారం మండల పరిధిలోని బారఖత్ గూడెంలో ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. వర్షాభావ పరిస్థితిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు వ్యవసాయ శాఖ దృష్టికి తీసుకురావాలన్నారు. తమ శాఖ ఆధ్వర్యంలో నష్టపోయిన వాటిని సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక అందించనున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఏవో బుంగ రాజు, ఏఈవో ఉషశ్రీ, రైతులు వీరారెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెస్టారెంట్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

*తిరుమలగిరి 05 ప్రభాతవార్త*



శ్రీ వారాహి రెస్టారెంట్ మరియు ఫ్యామిలీ దాబాను తిరుమలగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన భోజనం అందించి మండల ప్రజల మన్ననలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జమ్మిలాల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మట్టి గణపతులతో పూజించాలి

*చిట్యాల, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*



పర్యావరణ పరిరక్షణ రక్షణ కోసం మట్టి గణపతులతో వినాయక చవితి పండుగలు జరుపుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకై అందరూ మట్టి గణపతులనే ప్రతిష్టించాలని కోరారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణ సమతుల్యతకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పి.వీరేందర్ కౌన్సిలర్లు రెముడాల లింగస్వామి, కోనేటి కృష్ణ, నాయకులు జగిని బిక్షంరెడ్డి, సిలివేరు శేఖర్, గంటా శ్రీనివాసరెడ్డి, బొర్రా రెడ్డి మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## విరాట్‌శక్తి కేంద్రం ఆద్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదుపై అవగాహన

*కేతేపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*



కేతేపల్లి మండల కేంద్రంలో విరాట్‌శక్తి కేంద్రం ఆధ్వర్యంలో బిజెపి సభ్యత్వ నమోదుపై అనుసరించాల్సిన విధివిధానాలపై విరాట్‌శక్తి కేంద్రంలోని బూత్ అధ్యక్షులతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, శక్తి కేంద్ర ఇంచార్జి పిట్టల వెంకట్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చినేని జానీ, రాష్ట్ర నాయకురాలు అయితగోని అనిత, మండల ఉపాధ్యక్షులు వీరబోయిన నాగయ్య, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సమ్మెట విజయలక్ష్మి, బూత్ అధ్యక్షులు అయితగోని చంద్రశేఖర్, బొజ్జ సుధాకర్, ఇరగదిండ్ల పద్మ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా రాధాకృష్ణన్ జయంతి వేడుకలు



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** భారత రెండవ రాష్ట్రపతి, ఉపాధ్యాయ వృత్తిని దైవంగా భావిం,ఇ ఎంతో మంది ప్రయోజకులను తీర్చిదిద్దిన డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను మహాత్మాగాంధి విశ్వ విద్యాలయంలో ని సైన్స్ కళాశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార య్రకమంలో ప్రిన్సిపల్ ప్రేమ్ సాగర్, మద్దిలేటి, హైమావతి, జ్యోతి, తిరుమల, ఉపేంద్ర రెడ్డి, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు చెరుకు స్వామిగౌడ్



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** నీటి పారుదల శాఖకు సంబంధించి ఆగస్టు 30న యాదాద్రి భువనగిరి జిల్లాలో పార్లమెంట్ నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొనేందుకు హెలికాప్టర్‌లో వచ్చిన రాష్ట్ర మంత్రులను ఆహ్వానించేందుకు హెలిపాడ్ వద్దకు వెళుతున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను అడ్డుకొని అవమానించిన పోలీసు అధికారులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు చెరుకు స్వామిగౌడ్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. సుదీర్ఘ కాలంగా ప్రజాక్షేత్రంలో ఉంటూ రెండోసారి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిచి పనిచేస్తున్నాడు. భువనగిరి నియోజకవర్గం పక్కన ఉన్న నకిరేకల్ నియోజకవిర్గంలో నిరంతరం ప్రజలలో ఉండే వ్యక్తి ఎమ్మెల్యే వీరేశంను పోలీసు అధికారులు గుర్తు పట్టకపోవడం చాలా బాధాకరమని అన్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం ప్రోటోకాల్‌ను పకడ్బందీగా అమలు చేయాలని, ఎమ్మెల్యే వీరేశంను అవమానపరిచిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## సమాజానికి సన్మార్గాన్ని చూపేది గురువులు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



తరగతి గదిలో పాఠాలు నేర్పడమే కాదు భవిష్యత్తు సమాజాన్ని కూడా గురువులు నిర్మిస్తారని నార్కట్‌పల్లి బస్‌స్టేషన్ మేనేజర్ ఎం.వి.చారి , ఆఫీస్ సూపరింటెండెంట్ విజయ్‌కుమార్‌లు అన్నారు.పాఠశాలలో బోధించినప్పుడే కాదు పదవి విరమణ పొందినా తమ వృత్తిని నిరంతరం పాటించే గురువులు నిజంగా సమాజానికి మార్గదర్శకులు అని వారు పేర్కొన్నారు.గురువారం గురుపూజోత్సవం సందర్భంగా స్థానిక బస్ డిపో ఆధ్వర్యంలో విశ్రాంత ఉపాధ్యాయులు చొక్కోళ్ళ పుష్పగిరిని ఘనంగా సన్మానించి మాట్లాడారు. కార్య క్రమంలో మెకానికల ఇంచార్జ్ సత్తయ్య,హెడ్ కానిస్టేబుల్ ఇంద్రారెడ్డి, కంట్రోలర్ శ్రీనివాస్, వెంకటేవ్వర్లు, వెంకయ్య, కండక్టర్లు సమత, సుధాకర్, నరసింహ, సంతోష్, బస్టాండ్ లోని ప్రయాణీకులు పాల్గొన్నారు.

## కిషోర బాలికల్లో రక్తహీనతను పోషకాహారంతో తగ్గించాలి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



సమతుల ఆహారం, చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలుసుకుని తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలను అందించే ఆహారంతో చిన్నారుల్లో, కిషోరబాలకిలలో పౌష్టికాహార లోపాన్ని సరిచేయవచ్చని దీనిపై తల్లిదండ్రులు పూర్తి అవగాహన కలిగిఉండాలని ఐసిడిఎస్ సైపర్‌వైజర్ సరిత అన్నారు. గురువారం మడంల కేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో పౌష్టికాహారం, చిరుధాన్యాల ప్రాముఖ్యతను ఆమె వివరించారు.ప్రతిఒక్కరూ ఇటువంటి జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అవలంబించి లాభపడాలని కోరారు.అంగన్‌వాడి వారు అందించే బాలామృతం మరియు ఇతర పౌష్టికాహారాలను సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.కార్యక్రమంలో సిహెచ్‌ఓ శ్రీరాములు, ఏపిఎం శ్రీదేవి, ఈఓ సుభాన్, అంగన్‌వాడి టీచర్లు , ఆశలు, గ్రామ పంచాయితీ సిబ్బంది మరియు లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ట్రినిటీ పాఠశాలలో సర్వేపల్లి రాధాకిషన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కెవిపి.కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజులను ఘనంగా సత్కరించారు. అదే విధంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉజ్జిని మంజుల, కెవిబి.కృష్ణారావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెనెరెడ్డి రాజు, గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య రాజు, పోలోజు శ్రీలత, బొబ్బిళ్ల సంధ్య, సింగిరెడ్డి రజిత, జూకంటి జ్యోతి, టి.భవాని, కీర్తి, పందుల సంధ్య, జె.జ్యోతి, బి.సంధ్య, సువర్ణలక్ష్మీ, అనూష, రమాదేవి, అరుణ, పద్మజ, ఉషారాణి, సంతోషి, హరిక, నవ్యశ్రీ తదితరులున్నారు.

## ఘనంగా ఉపాద్యాయుల దినోత్సవ వేడుకలు

*రామన్నపేట, సెప్టెంబరు5 ప్రభాతవార్త*



ఉపాద్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండలం లోని వెల్లంకి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలోని ఉపాద్యాయులకు లక్ష్మీ హ్యాండ్లూమ్స్ అధినేత తూడి మురళీధర్ ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ళ విఠలాచార్య జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం సబ్జెక్టల వారీగా ప్రతిభ కనబరిచిన విద్యార్డులకు ఒక్కొక్కరికీ వెయ్యి రూపాయల చొప్పున ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు టి.సురేందర్‌రెడ్డి, ఏ.ఏ.పి.సి చైర్మన్ కూరెళ్ళ ఉదయరాణిలు పాల్గొన్నారు.

## ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** గురువులను గౌరవించడం మన సాంప్రాయం, గురువులతోనే విద్యార్థుల్లో మంచి విలువలు, నైతిక, సామాజిక బాధ్యతలు అవలంబిస్తాయని నార్కట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ముహమ్మద్ ఇస్మాయిల్ అన్నారు.గురువారం ఆయన అధ్యక్షతన కళాశాల ఆవరణలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గురువల యొక్క గొప్పదనాన్ని గుర్తించి వారి అనుభవాలను తమ భవిష్యత్తుకు ఆసరాగా మార్చుకుని మంచి నడవడికలవు అలవర్చుకోవాలని సూచించారు.అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.కార్యక్రమంలో టీచింగ్ అండ నాన్ టీచింగ్ స్టాఫ్ శంభయ్య, ఖమర్ సుల్తానా, నడింపల్లి వెంకటేశ్వర్లు , వీరమల్ల వెంకటేశ్, సంజీవ్ ప్రకాశ్, నియామత్ సుల్తానా, అంజిబాబు, అస్మా, సంతోషి, రాణి, తేజస్విని, ఆరిఫ్, యామిని, జ్యోత్స్న మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాములు మృతి పట్ల సంతాపం

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త** పట్టణ కేంద్రానికి చెందిన నిమ్మశెట్టి నరసింహ తండ్రి నిమ్మశెట్టి రాములు అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన మృతి పట్ల సంతాపం తెలిపిన నార్కట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ గురువారం ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో ఎస్‌కె.రఫీ, ఎస్.కె.చాంద్ పాషా, నిమ్మశెట్టి రాములు, ఎస్.కె.బషీర్, బుడ్డ గోపాల్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సేవా ధృక్పథంతో పని చేసినప్పుడే మంచి గుర్తింపు

### ...ఉత్తమ ఉపాద్యాయ అవార్డులు అభినందనీయం

### ..తెలంగాణ ప్రాంత ఉపాద్యాయ సంఘం

**చింతపల్లి,5సెప్టెంబర్,ప్రభాతవార్త:** సేవా ధృక్పథంతో విద్యార్థులకు విద్యాబోధన అందించినప్పుడే ఉపాద్యాయులకు గుర్తింపు లభిస్తుందని తెలంగాణ ప్రాంత ఉపాద్యాయ సంఘం చింతపలాల్లి మండల శాఖ అధ్యక్షుడు సోనగంటి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి శివకోటి కిరణ్ కుమార్ అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని జరిగిన జాతీయ ఉపాద్యాయ దినోత్సవంలో భాగంగా నల్లగొండ జిల్లా 2024 ఉత్తమ ఉపాద్యాయ అవార్డులు జడ్పీహెచ్ఎస్ వెంకటేశ్వర నగర్ గణిత ఉపాద్యాయుడు చిలక గోపాల్, తెలుగు ఉపాద్యాయుడు అంబోతు మణిపాల్, కుర్మపల్లి జెడ్పీహెచ్ఎస్ బయోసాన్స్ టీచర్ శాగం విజిత, సుధీర్‌రాజు, ఉమ్మాపురంశ్రీలేఖ,ఎంపిపి ఎస్ చింతపల్లి చిన్న వెంకటేశ్వర్లు, కుర్మేడు ఎంపిపిఎస్ జయశ్రీ,ఉమాంతలపల్లి యుపిఎస్ యతీష్ కుమార్,మోడల్ స్కూల్ చింతపల్లి ఉపాద్యాయులు అందుకోవడం గర్వించదగ్గ విషయమని అన్నారు.గత 34 సంవత్సరాలుగా విద్యారంగంలో మరీ ముఖ్యంగా గణితంలో చిలక గోపాల "(జెడ్పీహెచ్ఎస్ వెంకటేశ్వర నగర్ ,మాల్ ,చింతపల్లి) నాటిననుండి పని చేసిన ప్రతి చోట విద్యార్థుల ఉన్నతికి కృషి చేసిన సేవలకు నల్లగొండ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాద్యాయుడుగా రాష్ట్ర



రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి,డిఈవో బి.భిక్షపతి చేతులమీదుగా గురువారం అవార్డు అందుకోవడం చింతపల్లి మండలానికి ,ప్రభుత్వ పాఠశాలకు గర్వకారనమని అన్నారు.అదేవిదంగా ఉత్తమ ఉపాద్యా అవార్డులు అందుకున్న ఉపాద్యాయులకు తెలంగాణ ప్రాంత ఉపాద్యాయ సంఘం తరుపున వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఉపాద్యాయురాలిగా విజిత

చింతపల్లి,5సెప్టెంబర్,ప్రభాతవార్త:



చింతపల్లి మండలం కుర్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాద్యాయురాలు (బయో సైన్స్) శాగం విజిత జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాద్యాయురాలిగా ఎంపికయ్యారు. 2012లో కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాద్యాయురాలిగా చేరిన విజిత నాటినుండి పనిచేసిన ప్రతి చోట విద్యార్థుల ఉన్నతికి కృషి చేశారు.పిల్లలకు అర్థమయ్యేలా విద్యను బోధిస్తూ వారికి చదువుపై ఆసక్తి పెరిగేలా చూశారు.ప్రతి అంశాన్ని ప్రాక్టికల "గా చూపిస్తూ బోధించడం ఆమె ప్రత్యేకత.తన 12ఏళ్ల ప్రస్థానంలో ఎందరో విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలిచేలా చేశారు.మారుతున్న బోధన పద్దతులకు అనుగునంగా నూతన సాంకేతికతను జోడించి బోధనలో వైవిధ్యాన్ని చూపిస్తూ విద్యార్థులకు అర్థమయ్యేలా సులభంగా బోధిస్తూ రాష్ట్ర ఉన్నతాధికారుల ప్రశంసలు పొంది ప్రత్యేక ప్రణాళికతో బోధిస్తున్న విజిత కృషిని గుర్తించి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,రోడ్లు భవనాలు,సినీ ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం భిక్షపతి చేతులమీదుగా గురువారం అవార్డు అందుకున్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాద్యాయురాలిగా ఎంపిక కావడంపట్ల చింతపల్లి ఎంఈవో గురువారావు,కుర్మపల్లి హైస్కూల్ ప్రధానోపాద్యాయులు పద్మచారి,పాఠశాల ఉపాద్యాయిని ఉపాద్యాయులు ,గ్రామస్తులు అభినందించారు.

## సిసి కెమెరాల ఏర్పాటు అభినందనీయం

చింతపల్లి,5సెప్టెంబర్,ప్రభాతవార్త:

సిసి కెమెరాల ఏర్పాటు అభినందనీయం అని నాంపల్లి సర్కిల్ సిఐ నవీన్ అన్నారు. మండల పరిధిలోని తక్కల్లపల్లి గ్రామంలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాంవం దగ్గర తాజా మాజీ ఉప సర్పంచ్ మేతరి శోభారాణి యేసు ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను గురువారం నాంపల్లి సిఐ నవీన్ కుమార్ ,చింతపల్లి ఎస్ఐ యాదయ్యలు ప్రారంభించారు. అనంతరం వారిని గ్రామస్తులు శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్కలపల్లి తాజా మాజీ ఉప సర్పంచ్ మేతరి శోభారాణి యేసు సహకారంతో గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకరించినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిసి కెమెరాల ద్వారా క్రైమ్‌రేట్ తగ్గించవచ్చని నేరాలు అదుపులోకి వస్తాయని,ఒక్క సిసి కెమెరా 100మంది పోలీసులకు సమానం అని పేర్కొన్నారు.వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి



వాహనాలు నడపాలని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ గుండ్లపల్లి అనిత నర్సింహారెడ్డి,మాజి ఎంపిటిసి పొగాకు శ్రీశైలం, పందుల యాదయ్య,కాసారపు మల్లయ్య,మాజి కోఆప్షన్ సభ్యులు పోతగోని రామస్వామిగౌడ్,గ్రామ పెద్దలు,గ్రామ యువకులు,ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఐడికార్డులు,బెల్టుల పంపిణి

**చింతపల్లి,5సెప్టెంబర్,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కుర్మపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాద్యాయులు మారెడ్డి నారాయణరెడ్డి తన సొంత ఖర్చులతో విద్యార్థులు 50మందికి ఐడి కార్డులు,టై బెల్టులు ఉచితంగా గురువారం అందజేశారు.తన స్వంత ఖర్చులతో విద్యార్థులకు ఐడి కార్డులు,టై బెల్టులను సమకూర్చి విద్యార్థులకు అందించాలనే గొప్ప సంకల్పం అభినందనీయమని ఎంఈవో గురువారావు అన్నారు.ప్రతి ఒక్క ఉపాద్యాయులు పాఠశాల అభివృద్దిలో భాగస్వామ్యులు అవ్వాలని సూచించారు.విద్యార్థులంతా పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరై బాగా చదువుకుని ఉపాద్యాయుల,తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అన్నారు.అనంతరం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. పాఠశాల ఉపాద్యాయిని, ఉపాద్యాయులు, విద్యార్థులు, ప్రధానో పాద్యాయులు నారాయణరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాద్యాయులు వి.చైతన్య, వైప్రణీత, వి.ఆశారాణి, సిహెచ్ రాధ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సన్‌షైన్‌లో ఘనంగా గురుపూజోత్సవం

చండూరు,5సెప్టెంబర్,ప్రభాతవార్త:



చండూరు మున్సిపాలిటీ పరిధిలోగల సన్‌షైన్ పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా గురువారం పా ఠ శా ల లో ని ఉపాద్యాయిని ఉపాద్యాయులను సత్కరించి ఘనంగా గురు పూజోత్సవం నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతి కార్య క్రమాలతో అలరించారు.పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ తల్లిదండ్రుల తరువాత స్థానం పొందిన గురువులని జీవితాంతం గుర్తుంచుకోవాలని ,వారు చెప్పే మాటలను ఆదేశాలుగా స్వీకరిస్తూ నిజ జీవితంలో వాటిని పాటించడం ద్వారా అత్యంత ఉన్నతమైన స్థానాన్ని పొందవచ్చని చెప్పారు.తనకు బోధించిన గురువులను ,తన పాఠశాలలోని ఉపాద్యాయిని ఉపాద్యాయులను ఈ సందర్భంగా కొనియాడుతూ సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్,వైస్ ప్రిన్సిపాల్ వినయ్‌కుమార్,లతీఫ్ పాషా,పాఠశాల ఉపాద్యాయిని,ఉపాద్యాయులు పాల్గొన్నారు.




## డాన్‌బోస్కో కళాశాలలో ఘనంగా ఉపాద్యాయ దినోత్సవ వేడుకలు

చండూరు,5సెప్టెంబర్,ప్రభాతవార్త:



స్థానిక డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో ఉపాద్యాయ దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా ఉపాద్యాలందరినీ విద్యార్థిని,విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ మాట్లాడుతూ ఉపాద్యా యులు విద్యార్థులకు విద్యతోపాటు వారి సంపూర్ణ మూర్తి మత్వానికి కావలసిన అంశాలను వారికి నిరంతరం అందిస్తూ మార్గ దర్శకంగా ఉంటూ దేశానికి ఉత్తమ పౌరులను అందిస్తున్నారని, ఉపాద్యా యుల సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు.కళాశాల ప్రధానాధ్యా పకులు బాలశౌరి రెడ్డి మాటాల్డఉతూ ఉపాద్యాయులు విద్యార్థులలోని అంతర్గత సామర్థ్యాన్ని ,నైపున్యాలను వెలికి తీస్తూ వారి ఔన్నత్యానికి కృషి చేస్తారని, అన్ని వృత్తులకంటే ఉపాద్యాయ వృత్తి ఎంతో పవిత్రమెనది,బాధ్యతాయుతమైదన్నారు.దేశాభివృద్ధికి ఉపాద్యాయుల కృషి ఎంతో గొప్పదని ఉపన్యసించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆనందంతో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

చండూరు రూరల్,5సెప్టెంబర్,ప్రభాతవార్త:



పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ ఎం.సుజాత అన్నారు.ఇడి కుడ ప్రాథమిక పాఠశాలలో గురువారం అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారం,సంపూర్ణ ఆరోగ్యం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటిలో 14 మందిని నియమించారు. పోషణ మాసంలో భాగంగా ప్రతి గర్భిణి స్త్రీ,బాలింతలు ,చిన్నపిల్లలు పోషక విలువలు ఉన్న ఆకుకూరలు,పాలు,గుడ్లు,మొలకెత్తిన గింజలు, రాగులు తదితర వాటిని ప్రతినిత్యం తీసుకునే ఆహారంలో భాగంగా అలవర్చుకోవాలని అన్నారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ క్యాలరీల శక్తినిచ్చే ఆహార పదార్థాల గురించి ,18 సంవత్సరాలలోపు ఆడపిల్లలకు వివాహాలు చేయవద్దని వివరించారు.ఈ కార్యక్రమంలో బాలలత పరిరక్షణ కమిటీ మెంబర్ రాము,ప్రధానోపాద్యయలు కె.శ్రీనివాసులు,శరత్,సరిత,విఓఏ జ్యోతి,ఏఎల్ఎంసి కమిటీ మెంబర్లు ,అంగన్వాడీ టీచర్లు ఎం శోభ, టి.జ్యోతి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామ పెద్దలు,పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటి సభ్యులతో సమావేశం

**కేతేపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** కేతేపల్లిలో గణేష్ పండుగ సందర్భంగా కేతేపల్లి గణేష్ ఉత్సవ కమిటి సభ్యులతో మీటింగ్ ఏర్పాటు చేసి గణేష్ నవరాత్రులలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేయడం జరిగింది.

# ఉపాధ్యాయుడే జాతి నిర్మాణం

నకిరేకల్ 05 ప్రభాతవార్త

విద్యార్థులకు అన్నింటా ఆదర్శంగా ఉంటూ తరగతి గదిని నిశిత బోధనతో ప్రభావితం చేస్తూ విద్యార్థులను సమున్నత శక్తిశాలురుగా రూపొందించే మహోదార్శనికులు జాతి నిర్మాతలు ఉపాధ్యాయులని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం నిర్వహించిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి డా.బెల్లి యాదయ్య అధ్యక్షత వహించి ప్రసంగించారు. సర్వేపల్లి రాదాకృష్ణన్ ఉపాధ్యాయుడి నుండి రాష్ట్రపతి వంటి అత్యున్నత స్థానానికి ఎదిగిన మహనీయుడని రచయితగా, ఉపకులపతిగా, విద్యావేత్తగా, తత్వవేత్తగా రాజకీయ వేత్తగా సమకాలిన ప్రపంచ మేధావులలో అగ్రగణ్యుడని ఆయన స్ఫూర్తితో ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు. విద్యార్థులకు గొప్ప లక్ష్యాలు కలలు ఉండాలని అప్పుడే గురువుల చేయూత నిండుగా ఉంటుందని విద్యార్థులకు అధ్యాపకులు తమ ప్రసంగాల్లో సూచన చేశారు. సభా కార్యక్రమానికి



ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి హరిత అనుసంధానకర్తగా వ్యవహరించగా అధ్యాపకులు శ్రీనివాస్, శంకర్, నర్సింహాచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీష్, కార్యాలయ సిబ్బంది వెంకన్న, సయ్యద్, సుదర్శన్, కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు. గురు పూజోత్సవాన్ని పురస్కరించుకోని స్థానిక విశ్రాంత హిందీ పండితులు సత్తిరెడ్డిని కళాశాల తరపున ఘనంగా అధ్యాపకులు సన్మానించారు.

# విద్యార్థుల ఉన్నతిలో ఉపాధ్యాయులే ప్రధాన భూమిక

**విద్యార్థులకు షూస్, టై, బెల్టులు వితరణ చేసిన సామ మహేందర్, నరేష్**

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని పిట్టంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో భారత తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురువారం ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులందర్ని గ్రామస్తులు, విద్యార్థులు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి ఉపాధ్యాయులదే ప్రధాన భూమిక అని పలువురు అన్నారు. అనంతరం ఆ పాఠశాల విద్యార్థుల కోసం అదే గ్రామానికి చెందిన సామ మహేందర్రెడ్డి దంపతులు, తన సోదరుడు సామ నరేష్రెడ్డిలు రూ. 10వేల నగదుతో కొనుగోలు చేసిన షూస్, టై,



బెల్టులు సాక్స్ ప్రత్యేకంగా తయారు చేయించిన టై, బెల్టులులను పంపిణీ చేశారు. మహేందర్రెడ్డి దంపతులను శాలువాతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధానయనయుడు పంతంగి కరుణాకర్గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వీసం బాబు, మాజీ ఎంపిటిసి సభ్యుడు దేవరపల్లి సత్తిరెడ్డి, నాయకులు మోహన్రెడ్డి, ఉపేందర్, ఉపాధ్యాయులు జయంతిమాల, చేపూరి దయాకర్, సంపూర్ణ, అంగన్వాడీ టీచర్స్ పరమేశ్వరి, పావని, విద్యార్థులుపాల్గొన్నారు.

# పోషక విలువలతో కూడిన ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** గర్భిణులు, బాలింతలు పోషక విలువలతో కూడిన ఆరోగ్యం తీసుకోవడం వల్ల తల్లీబిడ్డలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ ఏసిడిపివో వెంకటమ్మ అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ అభియాన్ మాసోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆమె ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీతతో కలిసి పాల్గొని కిశోర బాలికలకు రక్తహీనతపై పోషకాహారంపై బాలింతలు, గర్భిణీలకు అవగాహన కల్పించి మాట్లాడారు. గర్భవతులుగా వున్నప్పుడు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని, గర్భిణీ సమయంలో సుమారు 12కిలోల బరువు పెరగాలని వెయ్యి రోజులు ప్రాముఖ్యత గురించి బాలింతలు, తల్లులకు వివరించారు. మనం ప్రతిరోజు తీసుకునే ఆహారంలో వుండే పోషక విలువలను తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం నాగరాణి, శాంత, శ్రీలత, అంగన్వాడీ టీచర్లు రేణుక, అండాలు, పద్మ, సునిత, ధనలక్ష్మి, నాగేంద్రమ్మ ఆశా కార్యకర్తలు, తల్లులు, బాలికలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మాధ్యమం ముదావాహం

**యంపిడివో బి. శ్రీనివాస్రావు**



**కేతేపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియం బోధన చాలా సంతోషించదగ్గ విషయం అని తద్వార గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని కేతేపల్లి యంపిడివో బి. శ్రీనివాస్రావు అన్నారు. భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరిపే గురుపూజోత్సవ సందర్భంగా కేతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు లాజరస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమంలో లాజరస్ బాల్యమిత్రులు మాదాసు బాలస్వామి, చందా రామ మూర్తిలు జెడ్పిహెచ్ఎస్, పిఎస్ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఉన్నతమైన పాత్ర ఉపాధ్యాయులని, పిల్లలను ఉన్నత శిఖరాలకు చేర్చేది ఉపాధ్యాయులేనని అన్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రంజని, జెడ్పిహెచ్ఎస్, పిఎస్ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

చిట్యాల, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:



ఉపాధ్యాయ దినోత్సవం స్థానిక జరిపి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. కరుణాకర్రెడ్డి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయు లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ అండాలు, ఉపాధ్యాయులు మాధవి, మధుమతి, చిలక రాజు శ్రీనివాస్, కోణం శ్రీనివాస్, ఇందిరా, కవిత, సైదులు, ప్రసన్న, శైలజ, మంజుల, సాదిక్, జానకి, శ్రీనివాస్, తిరుమల్ తదితరులు ఉన్నారు.




# మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

నకిరేకల్ 05 ప్రభాతవార్త



20 రోజుల క్రితం భర్త భార్యని చంపడంతో వాళ్లకున్న ముగ్గురు చిన్నారులు అనాథలు అయ్యారు. అసలే నిరుపేద కుటుంబం. ముగ్గురు పిల్లలు కడపర్తిలో ఉన్న వాళ్ల తాతయ్య అమ్మమ్మ దాసోజు వీరయ్య రాములమ్మ దగ్గర ఉంటున్నారు. లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు నకిరేకల్లో కడపర్తిలో ఉంటున్న వారి ఇంటికి వెళ్లి నాలుగు నెలలకు సరిపడా బియ్యం, నిత్యావసరాలు, 10 వేల రూపాయలు ఆర్థికసాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, నరేందర్, శ్రీకాంత్, హరిప్రసాద్, వెంకటరత్నం, వెంకన్న, ఉమ తదితరులు పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

నకిరేకల్ 05 ప్రభాతవార్త



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. జాతీయ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకోని గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని గుండగోని మైసయ్య ఫంక్షన్ హాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో పాటు రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్, నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్రెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్కుమార్రెడ్డి, మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నల్గొండ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేత

**కేతేపల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** కాసనగోడు గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు గొల్ల సైదులు పెద్దకర్మకు మాజీ నకిరేకల్ మార్కెట్ చైర్మన్ చల్ల కృష్ణారెడ్డి వారి సతీమణి మాజీ సర్పంచి చల్ల పూలమ్మ రూ. 10వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు చెరుకు రోశయ్య, బొజ్జ వెంకన్న, మాచర్ల శంకరయ్య, బొజ్జ సతీష్ తదితరులు పాల్గొన్నారు.






# ప్రశాంతమైన వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలి

**మండపాల వద్ద అసాంఘీక కార్యక్రమాలు చేపడితే**
**కఠిన చర్యలు తప్పవు**
**డిజెలకు అనుమతులు లేవు**
**వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి**



**నల్లగొండ 05 ప్రభాతవార్త** ఈ నెల 7 నుంచి జరగనున్న గణపతి నవరాత్రోత్స వాలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని వన్ టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి గురువారం తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే కమిటీ సభ్యులు మండపాల వద్ద చాలా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే మండపాల వద్ద ఏర్పాటు చేసే లైట్లకు సంబంధించి విద్యుత్ తీగలు సరిగా ఉండేలా చూసుకోవాలని వర్షాకాలం కావడంతో ముఖ్యంగా విద్యుత్ విషయంలో సంబంధిత అధికారులతో ఎప్పటికప్పుడు సలహాలు తీసుకుంటూ జాగ్రత్తగా విద్యుత్ సరఫరా చూసుకోవాలన్నారు. ప్రతి మండపం వద్ద నవరాత్రి ఉత్సవాలు ముగిసే వరకు రాత్రి సమయంలో ఇద్దరు ముగ్గురు నిర్వాహకులు ఉండాలని అన్నారు. ఎవరు లేనట్లయితే అర్ధరాత్రి వేళ ఏమైనా జంతువులు వచ్చి లడ్డును, సామాగ్రిని పాడు చేసే అవకాశం ఉంటుందన్నారు. అలాగే సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మరాదని ఏదైనా సమస్య ఉన్న లేక సమాచారం కావాలన్న వెంటనే పోలీసు అధికారులను సంప్రదించాలన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో మండపాల వద్ద ఉండే యువకులు అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిమజ్జనం సందర్భంగా పోలీసు అధికారుల సూచనల మేరకు నిమజ్జనం చేయాలని, డిజెలకు పెద్ద స్పీకర్లకు ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని గుర్తుంచుకోవాలన్నారు. డిజెలు పెడితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# నల్లగొండ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

**ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన జర్నలిస్టులు**



**నల్లగొండ 05 ప్రభాతవార్త** నల్లగొండ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రంలోని టిఎన్జీవోస్ భవన్‌లో సీనియర్ జర్నలిస్టు ఫహీమొద్దీన్ అధ్యక్షతన ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షులుగా పులిమామిడి మహేందర్‌రెడ్డి ఆంధ్రజ్యోతి, ప్రధాన కార్యదర్శిగా గాదె రమేష్ దిశ, కోశాధికారిగా దండం పల్లి రవికుమార్ మన తెలంగాణ, ఉపాధ్యక్షులుగా భాస్కరాచారి ఈనాడు, శేషు ఇండియన్ ఎక్స్‌ప్రెస్, కిరణ్‌రెడ్డి ఐ న్యూస్, కోటగిరి రామకృష్ణ 99 టీవీ, రవిశంకర్ హాండ్స్ ఇండియా, అశ్వక్ అహ్మద్, ఎతాహ్మద్, రెడ్డిపల్లి యాదగిరి, ఐబిసి, జూలకంటి అశోక్‌రెడ్డి టీవీ5, కార్యదర్శిగా జిల్లా యాదయ్య ప్రజాపక్షం, శివప్రసాద్ ఆంధ్రప్రభ, శ్రీనివాస్ నమస్తే తెలంగాణ, శ్రీనివాస్ డెక్కన్ క్రానికల్, శ్రీనివాస్‌రెడ్డి సాక్షి, పాలకూరి శేఖర్ ఐబిసి. కంది వేణు ఎక్స్‌ప్రెస్ ఫోటోగ్రాఫర్, భాస్కర్ ఎన్ టీవీ, ప్రచార కార్యదర్శిగా ఉబ్బని సైదులు ఆంధ్రజ్యోతి, సాంస్కృతిక కార్యదర్శిగా కంది భజరంగ్ ప్రసాద్ సాక్షి, క్రీడల కార్యదర్శిగా మధు జనంసాక్షి, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా వివిధ పత్రికలు, చానల్స్‌కు చెందిన జర్నలిస్టులు మదనాచారి, అశోక్‌కుమార్, శోభన్ బాబు, దోటి శ్రీనివాస్, యాదగిరి, ప్రేమ్, సైదాచారి, ఉపేందర్, మల్లేష్, సలీం, శ్రీనివాస్, వెంటేశ్వర్లు, కత్తుల యాదయ్య, గుండాల యాదగిరి, సోమ చంద్రశేఖర్, విజయ్, సత్యం, రాంప్రసాద్, లింగయ్య, సయ్యద్, మధు, టిఆర్ 9 మధు, ముచ్చర్ల శ్రీనివాస్, శ్రీనివాసులు, రాజు, శ్రీధర్, హరి, రామకృష్ణ, జాజాల కృష్ణతదితరులను ఎన్నుకున్నారు. సమావేశానికి హాజరైన టియుడబ్ల్యూజే టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు గుండగోని జయ శంకర్, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్‌చార్జి చల్లా సాంబశివరెడ్డి, సాక్షి బ్యూరో గణేష్, ఐబిసిఎండి భాస్కర్ తదితరులు హాజరై మాట్లాడారు. ఈ సమావేశం లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారంతో పాటు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణంతో పాటు పలు అంశాలను చర్చించారు. అనంతరం నూతన కమిటీని శాలువాలతో సత్కరించారు. ఈ సమావేశంలో వివిధ పత్రికలు, ఛానల్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకోవాలి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



అల్పపీడనం వల్ల కురుస్తున్న వర్షాలకు, వరదలకు చనిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని, ప్రాణనష్టం, పంటనష్టం, ఆస్తినష్టం అంచనా వేసి తక్షణ వరద సహాయం అందించాలని సిపిఐ (ఎం) నార్కట్‌పల్లి మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వరదల్లో ప్రాణాలు కోల్పోయిన వారికి తమ పార్టీ సంతాపాన్ని తెలుపుతుందని వారు పేర్కొన్నారు. అకాల వర్షాలకు ఎక్కువగా పేద ప్రజలు నష్టపోయారని, ఇల్లు లేక, డబ్బులు లేక, కట్టుబట్టలతో రోడ్డుపైన పడ్డ వేలాదిమంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరదలు తగ్గక ముందు ఒక రకమైన కష్టాలు ఉన్నాయని, ఇప్పుడు మరో రకమైన ఇబ్బ ందులు అంటు వ్యాధుల రూపంలో తలెత్తుతున్నాయని , వీటిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నష్టపోయిన వారికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, మండల కమిటి సభ్యులు చింతపల్లి బయ్యన్న, దండు రవి, కల్లూరి కంఠం మహేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది

**సాందీపని హెచ్‌ఎం పోగుల రాములుగౌడ్**

కట్టంగూర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్తఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని సీనియర్ జర్నలిస్టు, సాందీపని పాఠశాల ప్రధానో పాధ్యాయులు పోగుల రాములుగౌడ్ పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల కేంద్రం లోని సాందీపని పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు గట్టిగొర్ల యాదగిరి, నిమ్మనగోటి వెంకట్‌ప్రసాద్, నాగమణి, పద్మ, రేణుక, మంగ, సరిత, స్వప్న, లావణ్య, శిరీష, సోమగాని గీత పాల్గొన్నారు.



# సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యం

**మాజీ మండల విద్యాధికారి బీరం మోహన్‌రెడ్డి**

*కట్టంగూర్, సెప్టెంబర్ 5,ప్రభాతవార్త*



సేవా కార్యక్రమాలే లయన్స్‌క్లబ్ లక్ష్యమని కట్టంగూర్ మండల మాజీ విద్యాధికారి బీరం మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్‌లోని ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భం గా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో టైలు, బెల్టులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈసందర్భంగా లయన్స్‌క్లబ్‌వారి సేవలకు పాఠశాల యాజమాన్య కమిటీ, ఉపాధ్యాయులు, తల్లిద ండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బృందం మల్లారెడ్డి, జానకిరెడ్డి, సంజీవరెడ్డి, అశోక్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు నాయిని ఇందిరాదేవి, ఎస్. స్వరూపారాణి, ఎ. వెంకట రమణ, యం. మహేశ్వరి, యం. యాదమ్మ, మాజీ విద్యాకమిటీ చైర్మన్ మేడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే వృత్తి ఎంతో పవిత్రమైంది

**సమాచార హక్కు పరిరక్షణ సమితి అధ్యక్షుడు బొమ్మరబోయిన కేశవులు**



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త** సమాచార హక్కు పరిరక్షణ పమితి మరియు ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు నల్లగొండ పట్టణ పద్మా నగర్‌లో గల మిరియాల కమలమ్మ వెంకటయ్య ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవానికి పాఠశాల ప్రదానోపాధ్యాయులు విజయ్‌కుమార్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతూ ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే వృత్తి ఎంతో పవిత్రమైందని తెలుపుతూ ఆ పాంశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయిని మేరీ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయు రాలుగా గుర్తింపు పొందడం హర్షించదగ్గ విషయమని పేర్కొంటూ ఆ ఉపాధ్యాయురాలుకి శాలువాతో సన్మానించారు. ఒక ఉపాధ్యాయునిగా పనిచేస్తూ రాష్ట్ర రాష్ట్రపతి పదవి చేరుకున్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ యొక్క కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి సభ్యులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లానిటేషన్‌పై సర్వే నిర్వహించిన అధికారులు



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామంలో గురు వారం రోజున నల్లగొండ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు క్రీడా ప్రాంగణం లో, ఇంటింటా ప్లానిటేషన్ పై అధికారులు సర్వే నిర్వహించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆదేశాలు పాటిస్తూ మొక్కలు విరివిగా పెంచడంతో పాటు వాటిని సంరక్షణ చేయడంపై మండల అధికారులు ప్రజలలో అవగాహన కల్పించడంపై జిల్లా అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కాలనీలలో ఫాగింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, రాంచందర్ నాయక్, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, ఈసీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను జడ్పీహెచ్‌ఎస్ కొండమల్లేపల్లిలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. అనంతరం జరిగిన సభలో ప్రధానోపాధ్యాయులు రమావత్ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ అన్ని వృత్తుల్ని తయారు చేసే గొప్ప వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. అదేవిధంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను కొనియాడారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ

# విద్యా రంగ సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు చేస్తాం

-ప్రభుత్వ మహిళా జూనియర్ డిగ్రీకళాశాలలను ఏర్పాటు చేయాలి

-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేష్, శంకర్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన మెనూ పాటించకుండా నాసిరకమైన భోజనం పెడుతున్నారని, పెరుగుతున్న ధరలకుఅనుగుణంగా కాస్మోటిక్ చార్జీలను పెంచాలని ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్లు అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్లలో సంరక్షణ ప్రభుత్వ విద్యను కాపాడుకోవాలనేనినాదంతో జిల్లా వ్యాప్తంగా మోటార్ సైకిల్యాత్ర నిర్వహించారు. ఈ యాత్ర అడవిదేవులపల్లి మండలకేంద్రానికి చేరుకొని వివిధ పాఠశాలలనుసందర్శించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అడవిదేవులపల్లి మండలంలో గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 8నెలల నుండి బకాయిలో ఉన్న మెస్చార్జీలను వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహిళా కో-కన్వీనర్ కావ్య, జిల్లా ఉపాధ్యక్షులు కుర్రా సైదానాయక్, రమావత్ లక్ష్మణ్, వెంకటేష్, రవీందర్, జిల్లా కమిటీ సభ్యులుజగన్, జగదీష్, వీర్న,



సంతోష్, శ్రవణ్, నాయకులు స్పందన, పావని, సాయిచందు, నవీన్, సందీప్లున్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజురీయంబ ర్స్ మెంట్ను వెంటనే విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మోటార్సైకిల్పోరుయాత్ర చండూరులో ప్రారంభమైగురువారం మిర్యాలగూడకు చేరుకుంది. ఈ సందర్భంగా మోటార్సైకిల్యాత్రకు ప్రజాసంఘాల బాధ్యులు పూలమాలలు వేసిస్వాగతం పలికారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్చార్జీలు పెంచాలని, ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల పరిస్థితి అగమ్యచరంగా ఉందన్నారు. మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ప్రభుత్వమహిళా జూనియర్, డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ మాట్లాడుతూరాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజురీయంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఒక సమగ్రమైన చర్చ జరిగేందుకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోవేములపల్లి మాజీ ఎంపిపి గోవర్ధనమ్మ, డివైఎఫ్ఐ సోషల్మీడియా రాష్ట్ర కన్వీనర్ అంజాద్, ధీరావత్ శ్రీను, లక్ష్మణ్నాయక్, కుర్రా సైదానాయక్తదితరులు పాల్గొన్నారు.

# వైరల్ ఫీవర్పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా మలేరియా అధికారి దుర్గయ్య



త్రిపురారం,5సెప్టెంబర్,ప్రభాతవార్త:

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రబలుతున్న అంటు, సీజనల్ వ్యాధులు,వైరల్ ఫీవర్ పట్ల అవగాహనతో కూడిన అప్రమత్తతో వ్యవహరించాలని జిల్లా మలేరియా అధికారి దుర్గయ్య అన్నారు. గురువారం మండలంలోని కంపసాగర్ ఆదర్శపాఠశాల, కెజిబివిలలో విద్యార్థినిలు విషజ్వరాల బారిన పడుతున్నారన్న సమాచారంతో మండల వైద్యాధికారి డా. ఆర్. శంకర్తో కలిసి ఆయా పాఠశాలలోని విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధుల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతలను పాటిసూనత కలుషిత నీరు తాగకుండా వేడి పదార్థాలను తీసుకోవాలని అన్నారు. ఒంట్లో చిన్నపాటి నలత ఉన్నా జలుబు, దగ్గు, ఒళ్లు, తలనొప్పి వికారం వంటి లక్షణాలు ఉంటే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు. అవసరమైతే అనారోగ్యబారిన పడిన వారి రక్తనమూనాలను సేకరించి అందుకు అవసరమైన మందులను వాడాలన్నారు. టైఫాయిడ్ ,,డెంగ్యూ ,మలేరియా వంటివి వచ్చే అవకాశం ఉన్నందున వాటిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి అవసరమైన మందులు వాడాలని తెలిపారు. దోమల నివారణకు ఫాగింగ్ లాంటి చర్యలను చేపట్టాలన్నారు. పాఠశాలల పరిసర పరిశుభ్రతకు దోమలవ్యాప్తి నిరోధకానికి రసాయన పదార్థాలను స్ప్రే చేయంచారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మాతంగి వెంకటయ్య, హెచ్ఈవో వాసుదేవరెడ్డి, ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల ,వైద్యారోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# సాంకేతిక సమస్యతో కుటుంబ నిర్ధారణలో జాప్యం

నేరేడుచర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకంలో సాంకేతిక సమస్యలతో కుటుంబ నిర్ధారణ నమోదులో జాప్య ం జరుగుతుంది. కుటుంబ నిర్ధారణ చేపట్టిన నాటి నుండి ప్రతిరోజు గంటల తరబడి రుణమాఫీ యాప్ పనిచేయకపోవడం, ఆన్లైన్ సేవలు స్తంభించి పోతుండటంతో స్థానికంగా ఉండని రైతులు, ఉద్యోగులు కుటుంబ సభ్యులతో రావడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. కుటుంబ నిర్ధారణ నమోదు కోసం చిన్న పిల్లలతో, ఉద్యోగానికి సెలవులు పెట్టి రావడంతో సాంకేతిక కారణాల వల్ల జాప్యం జరుగుతుండటంతో నేరేడుచర్ల వ్యవసాయ అధికారి కార్యాలయం ఆవరణలో చంటి పిల్లలతో పడిగాపులు కాయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదట యాప్లో రుణమాఫీ డేటా పొంది అనంతరం దరఖాస్తు ఫారం పూర్తి చేసి ఆన్లైన్లో నమోదు



చేయాల్సి ఉంటుంది. దీంతో కొంతసేపు యాప్ పని చేయకపోవడం మరికొంత సేపు ఆన్లైన్ సేవలు పని చేయకపోవడంతోజాప్యం జరుగుతుండటంతో రైతులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని యాప్ ఆన్లైన్ సేవలు నిరంతరంగా పని చేసే విధంగా చర్యలు తీసుకొని కుటుంబ నిర్ధారణ ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు



నేరేడుచర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఈనెల 11వ తేది నుండి 17 వరకు సూర్యాపేట జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు పిలుపునిచ్చారు. గురువారం నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయంలో జరిగిన సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అమర వీరుల త్యాగాలు రాగాలుగా ఆలపించి ప్రజా కళాకారులు వాడ వాడలా ప్రచారం చేసి పార్టీకి జవసత్వాలు వచ్చేలా కృషి చేయాలని కోరారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రారంభానికి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, ముగింపు కార్యక్రమానికి సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మునుగోడు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి, సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం అధ్యక్షత వహించగా మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, అఖిల భారత యువజనసమాఖ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుడు కొమ్మరాజు వెంకటాద్రి పాల్గొన్నారు.

# గండ్లుపడిన చెరువులకు మరమ్మతులు చేపట్టాలి

- రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి

- రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ

హుజూర్నగర్టౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

నియోజకవర్గంలో అకాల వర్షాల వల్ల గండ్లు పడిన చెరువులను మరమ్మతులు చేసి సాగర్ నీటితో వాటిని నింపాలని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ అన్నారు. గురువారం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, చెరువులు, కాలువల మరమ్మతులు చేపట్టాలని వినతిపత్రాన్ని ఆర్డీవో వి. శ్రీనివాసులుకు అందించి అనంతరం సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ హుజూర్నగర్ నియోజకవర్గంలో బూరుగడ్డ నల్లచెరువు, చౌటపల్లి ఊరచెరువు,గోపాలపురం బట్టువానికుంట వంటి చెరువులు గండ్లు పడ్డాయని చెరువు కింది పొలాలు పూర్తిగా ఇసుక మేటలువేసి రైతులు నష్టపోయారని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు. హుజూర్నగర్ పట్టణంలో మురికి కాలువల నీరు ఊరచెరువుకు మళ్లించడం వల్ల శివాలయం వీధి, గోవిందపురంలో ఇండ్లు మునిగి నష్టపోయారని బాధితులను ఆదుకొని మురికి కాలువల నీరు వేరే వైపు మళ్లించాలని కోరారు. ఊరచెరువుపై నిర్మిస్తున్న ట్యాంక్ బండ్



పనులు నాణ్యతగా లేవని అన్నారు. వాటిని పరిశీలించి పటిష్టంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలన్నారు. నియోజకవర్గంలో కబ్జాలకు గురైన చెరువులను గుర్తించి వాటికి సరిహద్దులు నిర్ణయించి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, నాయకులు గుండు వెంకటేశ్వర్లు, దేవరం మల్లీశ్వరి, జక్కుల రమేష్, మామిడి నర్సయ్య, బండ్ల వెంకటరాములు, బొడ్డు అంజయ్య, సోమేశ్వరరావు, బాలబోయిన వెంకటేశ్వర్లు, ఎరగాని వెంకన్న, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను విద్యార్థులు అదర్శంగా తీసుకోవాలి

### -కామర్స్ ప్రొఫెసర్ డాక్టర్ అకుల రవి

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*





మిర్యాలగూడ పట్టణంలోని విజేత డిగ్రీకళాశాలలో గురువారం గురుపూజోత్సవ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమానికికళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా డైరెక్టర్ అఫ్ అడ్మిషన్, మహాత్మాగాంధీ యూనివర్సిటీ నల్లగొండ, కామర్స్ప్రొఫెసర్ డాక్టర్ అకుల రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ భారతదేశంలోని గురు శిష్యుల సంబంధాన్ని గూర్చి వివరిస్తూ విద్యావేత్త, రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఈనెల 5న యావత్ భారతదేశం గురు పూజోత్సవం నిర్వహించాలని నిర్ణయించారన్నారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో తట్టుకోవడానికి నిరంతరం జ్ఞాన సముపార్జనచేయాలని, అప్పుడు మాత్రమే మానవ జీవన వికాసానికి సార్ధకత ఏర్పడుతుందన్నారు. వెలుగులు విరజిమ్మే జ్ఞాపకాల కాంతులుగురువులన్నారు. ప్రిన్సిపల్ ధనుంజయ డాక్టర్ అకుల రవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యాపక వృత్తి నుంచి భారత దేశ అత్యున్నత పదవి రాష్ట్రపతిగా అంచెలంచలుగా ఎదుగుతూ సమాజానికి సేవ చేశారని, వారిని అదర్శంగా తీసుకొని విద్యార్థులు మంచి భవిష్యత్‌కు బాటలువేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్యయాదవ్, జగదీశ్వర్‌రెడ్డి, మాధవి, శ్రీనివాస్‌రెడ్డి, జలరాం,చంద్రకళ, రవి తదితరులు పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులు అధైర్య పడొద్దు..అండగా ఉంటాం

### -జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంటనష్టపోయిన రైతులు అధైర్య పడొద్దని, పంట నష్ట వివరాలువ్యవసాయ అధికారులకు తెలియజేస్తే ప్రభుత్వపరంగా అందుకుంటామని జిల్లా వ్యవసాయాధికారి పాల్వాయి శ్రవణ్‌కుమార్ అన్నారు.గురువారం మిర్యాలగూడ నియోజవర్గంలోని మాడ్గులపల్లి మండలం పాములపాడ్ గ్రామంలో వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన వర్షాల వల్ల పంటలకు జరిగిన నష్టం, తెగుళ్లపై పలు సూచనలుచేశారు. అనంతరం అయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన పలు మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు పంట నష్ట వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించే వ్యవసాయాధకారులకు తెలియజేయాలన్నారు.పంట నష్ట వివరాలను ప్రభుత్వానికి నివేదించి తగు విధంగా రైతులను అందుకుంటామన్నారు. అదే విధంగా రేషన్ కార్డు లేని కారణంగారుణ మాఫీ పొందని రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వేను పరిశీలించారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తించిన రేషన్‌కార్డు లేని రుణమాఫీపొందని వారి కుటుంబ సభ్యుల నిర్ధారణ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నందున అందుకు రైతులు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమండలో మండల వ్యవసాయాధికారి శివరాంకుమార్, ఏఈఓ వేణుగోపాల్‌రెడ్డి, రైతులున్నారు.

# నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరపుకోవాలి

### -మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్‌అర్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు గణేష్ నవరాత్రి ఉతస్వాలను శాంతియుతంగా జరుపుకోవా లని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తులలక్ష్మా రెడ్డి (బిఎల్‌అర్) అన్నారు. గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన నారాయణఅమిత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే వినాయక చవితి ఉత్సవాలునియోజకవర్గంలో శాంతియుతంగా చేపట్టాలని, దాని కోసం అధికారులు పూర్తి భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలందరుఅధికారులకు సహకరించి వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని కోరారు.ప్రతి విగ్రహానికి జియోట్యాగింగ్ చేస్తున్నట్లు, శోభయాత్రలోడిజేలు నిషేధించినందున నిర్వాహకులు ఎలాంటి అల్లర్లు, గొడవలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఈ సమావేశంలోమిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, సిఐలు కరుణాకర్, నాగార్జున, వీరబాబు, తహశీల్ధార్ హరిబాబు, విద్యుత్ ఎఇలు వెంకట్‌రెడ్డి, అమర్‌సింగ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీనవర్గాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

### -సిఎంఅర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు గురువారంమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) 122 చెక్కులు అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలందరికి ప్రచారం చేయాలన్నారు. బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతుందని, కాంగ్రెస్‌పార్టీని ప్రజలు అదరించి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, మాజీ ఎంపిపి జిందా, మాజీ ఎంపిటిసిలు అవుల రజితదేవేందర్‌రెడ్డి, ఇజ్రాయిల్, సుజాతబాలునాయక్, సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి,సుధాకర్, నాగరాజుయాదవ్, మాజీసర్పంచ్ తక్కెళ్లపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.



మిర్యాలగూడ వార్త

# లక్ష్యంతో విజయాలకు చేరువ కావాలి

### - ఐఆర్‌ఎస్ ఎస్.జనార్ధన్

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



విద్యార్థులు లక్ష్యంతో చదివి విజయాలకు చేరువ కావాలని బెంగుళూర్ అడిషనల్ కమీషనర్ ఆఫ్ ఇన్‌కం టాక్స్ అధికారి, ఐఆర్‌ఎస్ ఎస్.జనార్దన్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని పెరల్ ఇనిఫినిటి ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు విజయాలను సొంతంచేసుకోవడం ఎలా.. నాయకత్వ లక్షణాలు అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఎంచుకున్న లక్ష్యాలతో ప్రణాళికబద్ధంగా చదివి అనుకున్న లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. ఈ సందర్భంగా చదివేటప్పుడు గుర్తుంచుకోవడానికి కొన్ని టెకినిక్‌లను విద్యార్థులకు తెలియజేసి మంచి మార్కులు ఎలా సాధించాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఈవో చంద్రశేఖర్, స్పెషల్ ఆఫీసర్ డిసి.ప్రకాశ్, పాఠశాల హెచ్‌ఎం మురుగన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కరక్కాయలగూడెంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని కరక్కాయలగూడెం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు నిర్వహించి ఈ సందర్భంగా ఉపాధ్యాయులను రిటైర్డ్ హెచ్‌ఎం అంకతి అప్పయ్యను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంకతి అప్పయ్య మాట్లాడుతూ దేశ భవిష్యత్ నిర్ణయించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎనలేనిదన్నారు. దేశంలో అన్ని వర్గాల వ్యక్తులకు విద్యాబుద్ధులు నేర్పించి వారిని ఉన్నత స్థానాలకు ఎదిగేలా కృషి చేయడం ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంఛార్జ్ హెచ్‌ఎం బొల్లం వెంకటేశ్వర్లు, రిటైర్డ్ హెచ్‌ఎం ఎండి.మైనుద్దీన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌గా అమిత్‌నారాయణ్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ సబ్ కలెక్టర్‌గా అమిత్ నారాయణ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు రెవిన్యూ డివిజన్‌గాపిలుస్తున్న మిర్యాలగూడ డివిజన్ కార్యాలయాన్ని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సబ్ కలెక్టర్ కార్యాలయంగా ఉన్నతికరించి ఐఏఎస్‌అధికారిని సబ్ కలెక్టర్‌గా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు ఇవ్వగా గురువారం అమిత్ నారాయణ్ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలుస్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ అర్డీఓగా పనిచేసిన శ్రీనివాస్‌రావు మంచిర్యాల అర్డీఓగా బదిలీపై వెళ్లారు

# విద్యార్థులకు మార్గదర్శకుడు ఉపాధ్యాయుడే

**దొంగరి గోపికృష్ణ**

పెన్‌పహాడ్,5సెప్టెంబర్,ప్రభాతవార్త:

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే మార్గదర్శకుడు ఉపాధ్యాయుడేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొంగరి గోపి కృష్ణ అన్నారు.గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని లింగాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించగా, ఆయన పాల్గొని మొదటగా మాజీ రాష్ట్రపతి ,భారతరత్న సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివళులర్పించారు.అనంతరం ఉపాధ్యాయులందరికి శాలువాలు కప్పి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి వారి ఆశిస్సులు తీసుకుని మాట్లాడారు.తాను చదువుకున్నప్పటి ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన జ్యోతులను వెలిగించేవారని,విద్యార్థులను క్రమశిక్షణతో నడిపించేవారే ఉపాధ్యాయులన్నారు.తాను చదువుకున్న రోజులను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చదువుపట్ల ఆసక్తి పెంచుకుని భవిష్యత్తులో ఉన్నతంగా ఎదగాలని కోరారు.కార్యక్రమానికి విచ్చేసిన స్థానిక పల్లె దవాఖానా డా.రవీందర్‌నాయక్ విద్యార్థులకు సీజనల్



వ్యాధులపట్ల అవగాహన కల్పించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులు గోపికృష్ణను ,డాక్టర్ రవీందర్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వంగూరి యుగందర్,బుడిగం కోటేశ్వర్‌రావు,ఉపాధ్యాయులు జమాల్ షరీఫ్,ఖాసీం,శివ శంకర్,గోవింద్ నాయక్,సైదా నాయక్, రవిబాబు,మాధురి,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నూతనకల్,5సెప్టెంబర్,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులు వేరువేరుగా ఆటల పోటీలను నిర్వహించారు .అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో



సన్మానించి మెమొంటోలను అందజేశారు.పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు సత్ప్రవర్తన,పెద్దలపట్ల ఎలా గౌరవభావాలను కలిగిఉండాలి,జీవితంలో ఎదగడానికి విద్యార్థి దశనుండి చేయాల్సిన కృషి ,పట్టుదల విషయాలపై వివరించి ,ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను ,విశేషతను విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మారగాని విజయలక్ష్మి,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు గుర్రం యాదగిరిగౌడ్,బిక్కి రామన్న,యశ్వంత్,మతిన్,రాజేశ్వరి,సౌమ్య,రాజేశ్వరి,నవ్య,హేమ,మౌనిక ,అనూష,హేమలత,సునీత, ప్రియాంక,యాస్మిన్,పావని,విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## సైదులు మృతిపట్ల సంతాపం

త్రిపురారం,5సెప్టెంబర్,ప్రభాతవార్త:



మండలంలోని చెన్నాయిపాలెం గ్రామంల అనారోగ్యంతో మృతిచెందిన బొలిగొర్ల సైదులు కుటుంబాన్ని నాగార్జున సాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ గురువారం పరామర్శించారు.మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మృతుని కుటుంబానికి అండగా ఉంటామన్నారు.మృతికి భార్య ఇద్దరు కుమారులు,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఆయన వెంట మలిదశ ఉధ్యమకారుడు,బారాస మాజీ మండల అధ్యక్షులు అనుమలు శ్రీనివాస్‌రెడ్డి,ఏఎంసి మాజీ చైర్మన్ కామర్ల జానయ్య, నాయకులు కొనకంచి సత్యనారాయణ, మట్టయ్య,రాజు,తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణి

త్రిపురారం,5సెప్టెంబర్,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మాజి ఎంపిపి అనుమలు పాండమ్మ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనావత్ భాస్కర్‌నాయక్‌తో కలిసి లబ్దిదారులకు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో వివిద గ్రామాలకు చెందిన 53 మంది లబ్దిదారులకు సుమారు 16 లక్ష రూపాయల విలువ గల చెక్కులను పంపిణి చేసినట్లు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ పేదలకు మెరుగైన కార్పోరేట్ వైద్యం అందించేందుకు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,ఫాక్స్ మాజి చైర్మన్‌లు బుసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,అనంతరెడ్డి,నర్సి రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు మైలారుశెట్టి సైదయ్య, అమరేందర్‌రెడ్డి,జానయనయ,నగేష్‌యాదవ్,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుముల శీను,మాజి ఎంపిటిసి అంబటి రాము,మాజి సర్పంచ్ కలగాని శ్రవణ్,అనుమల వెంకటరెడ్డి,బాలకృష్ణ,కిషన్‌నాయక్,వేణు,తదితరులు ఉన్నారు.

## గణేష్ ఉత్సవ మండపాలకు అనుమతి తప్పనిసరి

**ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి**

మోతె,5సెప్టెంబర్,ప్రభాతవార్త:

గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని స్థానిక ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి అన్నారు.రోడ్లపై,ప్రజలు నడిచే దారిలో ,ఇరుకైన వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదని అన్నారు మండపంవద్ద కనీసం ముగ్గురు వాలంటీర్లు అందుబాటులో



ఉండాలన్నారు.మండపాల వద్ద ఉండే వాలంటీర్ల పేర్లను ఒక పుస్తకంలో నమోదు చేయాలని, మండపాలను గాలి వానకు తట్టుకునేలా పకడ్బందీగా నిర్మించాలని ,మండపాలలో ఎలాంటి మండే పదార్థాలు,టపాసులు ఉంచకూడదని తెలిపారు.మండపం పక్కన డ్రమ్ముల్లో నీటిని అందుబాటులో ఉంచాలని,మండపంవద్ద చిన్నపాటి ఒకటి,లేదా 2 బాక్సులను మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని,డిజెలకు అనుమతి లేదన్నారు.మండపం వద్ద మద్యం,జూదం,తదితర చట్టవిరుద్ధమైన సంఘ వ్యతిరేక పనులకు అడ్డాగా ఉపయోగించరాదని ,ఏదైనా అవసరమైతే డయల్ 100కు ,స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు.నిబంధనలను అతిక్రమించినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సమాజ మార్గ నిర్దేశకుడు ఉపాధ్యాయుడు

త్రిపురారం,5సెప్టెంబర్,ప్రభాతవార్త:

జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరువాత ఉన్నత స్థానాన్ని అలంకరించిన ఉపాధ్యాయుడి పాత్ర సమాజంలో మహోన్నతమైనదని ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి అన్నారు.మాజి రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించుకునే ఉపాధ్యాయ దినోత్సంలో భాగంగా గురువారం మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులకు సేవలు అందించిన ఉపాధ్యాయిని పూలమాలలు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత ఆశయాలతో సమాజహితంకోరే విదంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సత్యనారాయణ,సైదయ్య ,స్వామి,లక్ష్మి,మాలోత్ దశరథ నాయక్,శ్రీను,విజయలక్ష్మి,ఝాన్సీ,నరేందర్, లలిత,నీలిమా, తిరుపతమ్మ,తదితరులు ఉన్నారు.



## ఘనంగా గురు పూజోత్సవం

నేరేడుచర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని న్యూ అరబిందో డిగ్రీ, స్పందన జూనియర్ కళాశాలలో గురుపూజ దినోత్సవం, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాలు ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి కరస్పాండెంట్‌ప్రవీణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎడవెల్లి వెంకటరెడ్డిలు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు శ్రీధర్, కొప్పుల లింగారెడ్డి, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, శ్రీనివాస్‌చారి, సతీష్, ప్రభాకర్, నాగ ప్రసాద్, బాలకృష్ణ, నగేష్, కావ్య, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం నిర్వీర్యం చేసిన పోలీసులు

ప్రభాతవార్త, సూర్యాపేట:

డిప్యూటీ కమీషనర్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ నల్గొండ ఉత్తర్వుల మేరకు ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో పట్టణ సీఐ, ఎస్ఐ, పట్టణ పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు మద్యాన్ని సూర్యాపేట పట్టణ పోలీసు స్టేషన్ వెనకాల క్రింద పోసి నిర్వీర్యం చేశారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



ఆదేశాల మేరకు ఎక్సైజ్ శాఖ వారి ఉత్తర్వుల మేరకు 72 కేసుల్లో మద్యం బాటిళ్లను పగులగొట్టి నిర్వీర్యం చేశాం అని పట్టణ సీఐ రాజశేఖర్ తెలిపారు. దీని విలువ అందాజుగా 2.5లక్షలు విలువ ఉంటుందని సీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మ నాయక్ ఉన్నారు.

# మట్టిలో మాణిక్యాలను తయారు చేసే శక్తి గురువుకు మాత్రమే ఉంది

### -ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి ప్రభాతవార్త:

గురువులు విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలవాలని, భవిష్యత్ తరాలకు మంచి పౌరులను అందించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల





ఐలయ్య అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భారత తొలి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి అయిన భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 25 మంది జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఇది ఒక మంచి కార్యక్రమమని, ఈరోజు మనమంతా ఇక్కడ కూర్చున్నామంటే దానికి గురువులే కారణమన్నారు. ఆచార్యుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామంటే అది గురువుకు ఇచ్చిన ప్రత్యేకత అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నదని, జిల్లాలో 23 కోట్ల 80 లక్షలతో 588 ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా అన్ని మౌళిక వసతులు కల్పించి విద్యారంగానికి పెద్ద పీట వేసిందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో 718 టీచర్లకు పదోన్నతులు కల్పించిందన్నారు. విద్యా వ్యవస్థను ఇంకా పటిష్టం చేసేందుకు డిఎస్సి ద్వారా టీచర్ల ఖాళీలను భర్తీ చేయనుందని, విద్య వైద్యం మంచిగా ఉన్నప్పుడే రాష్ట్రం, దేశం బాగుంటుందని, అందుకే ముఖ్యమంత్రి విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ మీ చేతుల్లో ఉందని, ప్రైవేట్ స్కూల్స్ కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పించడం జరుగుతున్నదన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలను మంచి ఆలోచనలు, విద్య అందిస్తూ సమాజంలో మంచి పౌరులుగా గురువులు తీర్చి దిద్దుతారని, దేశానికి ఉపయోగపడేలా చేస్తారని, విద్యార్థుల విజయంలో గురువుల పాత్ర ఎంతో ఉంటుందని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా తీర్చిదిద్దుతారని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ.. విద్యారంగానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులను ప్రోత్సహించేలా ఉత్తమ గురువులను సన్మానించుకుంటున్నామని, విద్య అనేది సమాజానికి చాలా అవసరమున్న రంగమని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు దగ్గరగా ఉండి వారి భవిష్యత్ తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని అన్నారు. ప్రభుత్వం విద్యారంగానికి చాలా చేస్తున్నదని, వారి నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశ్యాన్ని మీరు నెరవేర్చాలని అన్నారు. తొలత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలామలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖ అధికారి కానుగ నర్సింహ్మా, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.గంగాధర్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్షాలోమ్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గర్భిణీ తన బిడ్డకు పోషకాహారం లోపం లేకుండా చూసుకోవాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

ప్రతి గర్భిణీ తన బిడ్డకు పౌష్టికాహారం లోపం లేకుండా చూసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. గురువారం పోషక మాసం సందర్భంగా తుర్కపల్లి మండలం మాదాపురం, పల్లెపహాడ్, గొల్లగూడెం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లి తన బిడ్డ పోషకాహార లోపం లేకుండా చూసుకోవాలని, నివారణకు ప్రతి బిడ్డకు రెండు గంటలకు ఒకసారి ఆహారం అందించాలని, తక్కువ బరువు ఉన్న పిల్లలను సూపర్వైజర్ ఫీడింగ్‌లో నమోదు చేయించి వారికి మెడికల్ ఆఫీసర్‌కు చూపించాలని అన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు కచ్చితంగా తాగించాలని, బిడ్డకు ఆరు నెలలు నిండిన వెంటనే అనుబంధ ఆహారం అందించాలని, అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించాలని తెలిపారు. ప్రతి గర్భిణీ అంగన్వాడీ కేంద్రంలోనే ఒక పూట సంపూర్ణ భోజనం చేయడం వలన కడుపులో ఉన్నప్పటి నుండే బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందని, బిడ్డకు ఆహారం అందించేటప్పుడు పరిశుభ్రత పాటించడం వలన ఎన్నో రోగాలను నివారించవచ్చు అని అన్నారు. ప్రతి గర్భిణీ తన ఆహారము తగు రంగులో ఉండేలా అనగా అన్నము, పప్పు, ఆకుకూరలు, గుడ్లు, పాలతో ఉండేలా చూసుకోవాలని అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిస్తామని తెలిపారు. అనంతరం తుర్కపల్లి అంగన్వాడీ కేంద్రాని సందర్శించి అంగన్వాడీ కేంద్రంలోని సరుకులను



పరిశీలించారు. అనంతరం తుర్కపల్లి మండలంలో జరిగిన ఆశా దేకు హాజరై ఎస్ఎస్ ఎఫ్పీ కార్యక్రమానికి అంగన్వాడీ, ఆశ సమన్వయంతో పనిచేస్తే పోషకాహార లోప సమాజాన్ని నిర్మించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ శిల్పిని, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ రుచిరా, డాక్టర్ రాహుల్ కుమార్, సీడీపీఓ స్వరాజ్యం రేకల, సూపర్వైజర్ నజీ మున్నీసా, మాదాపురం అంగన్వాడీ టీచర్లు జె.బాలమణి, బి.శంకరమ్మ, గొల్లగూడెం అంగన్వాడీ టీచర్ పద్మ, పల్లెపహాడ్ అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మీ, మోతీరామ్ తండా అంగన్వాడీ టీచర్ పరమేశ్వరి, ఆయాలు రమ్య, షాహినీ, కేతమ్మ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, తల్లులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో గురువారం కేసి గుప్తా జయంతి సప్తవ వారోత్సవాలలో భాగంగా శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సన్మాన సభకు ముఖ్యఅతిథులుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మాజీ అధ్యక్షులు ఐతరాములు పాల్గొని ఉపాధ్యాయులు పసుపు నూరి బసవరాజు, పోకల సోమన్న, సోమ బనారస్, పద్మాల ప్రభాకర్, అడ్డగుల్ల రమేష్, నాలా వెంకటేశ్వర్లు, ప్రొద్దుటూరు రాజు, కే.సునీతలకు శాలువాలతో సన్మాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి అధ్యక్షులు జిడిగం లక్ష్మయ్య, రీజియన్ చైర్మన్ మంచాల ప్రభాకర్, రీజియన్ సెక్రెటరీ పాలకుర్తి వేణుమాధవ్, రీజియన్ ఎక్స్టెన్షన్ చైర్మన్ బల్లి సోమశేఖర్, ప్రధాన కార్యదర్శి సుగ్గుల చంద్రశేఖర్, కోశాధికారి సోమబనారస్, జాయింట్ సెక్రటరీ కొడితాల కరుణాసాగర్ తదితరులు పాల్గొన్నారు.






# అసంఘటిత కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేయాలి

ఆలేరు ప్రభాతవార్త:



అసంఘటిత కార్మికులకు గుర్తింపు కార్డులు అందజేయాలని ఐఎన్‌టీయుసి యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ తెలిపారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా లేబర్ కార్యాలయంలో లేబర్ ఆఫీసర్ సయ్యద్ ముయిజ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసంఘటిత కార్మికులకు ప్రమాద బీమా వర్తిస్తుందో వారికి ఐఎన్‌టీయుసీ తరపున యూనియన్ తరపున బీమా ప్రీమియం చెల్లిస్తామని, బీమా సౌకర్యము కల్పించేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా లేబర్ ఆఫీసర్ సానుకూలంగా స్పందించి కార్మికుల సంక్షేమంకు సంబంధించి ఎలాంటి కార్యక్రమానికైనా పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారూ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ ఐఎన్‌టీయుసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ యూనియన్ సెక్రెటరీ ఇప్ప ప్రభాకర్, సీనియర్ నాయకులు గుర్రం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మిక కుటుంబాలు ప్రభుత్వంకు రుణపడి ఉంటాము

ఆలేరు ప్రభాతవార్త:



చేనేత కార్మిక కుటుంబాలు తెలంగాణ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రుణపడి ఉంటామని పద్మశాలి పట్టణ ప్రధాన కార్యదర్శి చిక్క శ్రవణ్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ట్రస్ట్ పథకం కింద 90 కోట్లు విడుదల చేయడంతో పట్టణ పద్మశాలి చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ కేంద్రంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జౌళీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 2022 సంవత్సరంలో ప్రారంభించబడిన త్రిఫ్ట్ పథకానికి 90 కోట్ల నిధులు చేసి చేనేత కుటుంబాలను ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలియజేయడం జరిగింది

# అంగన్వాడీ కేంద్రాలలో గురుపూజోత్సవం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాలలో గురువారం గురుపూజోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మొదటగా సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటోకు పూలదండ వేసి నివాళులు అర్పించారు. రాజాపేట మొదటి అంగన్వాడీ కేంద్రంలో టీచర్ రేపాక భాగ్యలక్ష్మికి పిల్లలు టీచర్‌కు గురుపూజోత్సవం సందర్భంగా సత్కరించారు. కుర్రారం అంగన్వాడీ కేంద్రంలో టీచర్ స్వప్నకు ప్రత్యేకంగా గిఫ్టులు ఇచ్చిన పిల్లలు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు.



## గురువులకు పూర్వ విద్యార్థుల సన్మానం

నేరేడుచర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



నేరేడచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరంలో 10వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 'గురు ప్రదక్షిణ' పేరుతో తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను వారి గృహాలకు వెళ్లి ఘనంగా సనా ్మనించారు. అప్పటి హిందీ భాషోపాధ్యాయులుగా పాఠశాలలో 23 సంవత్సరాలు సేవలందించి పదవీ విరమణ పొందిన ఎం.వై.నరసింహాచారి, వృత్తి విద్యా శిక్షకులుగా పాఠశాలలో 38 సంవత్సరాలకుపైబడి సేవలందిస్తున్న కురివెళ్ల శ్రీనివాసరావులను వారి ఇండ్ల వద్దకు వెళ్లి ఘనంగా



శాలువాలతో, పూలమాలలతో సనా ్మనించారు. నేరేడుచర్ల పట్టణంలో ఉంటున్న గురువులనే కాక వేరు వేరు ప్రాంతాలలో ఉన్న తమ గురువులను సైతం 'గురు ప్రదక్షిణ' కార్యక్రమం ద్వారా వారి ఇండ్ల వద్దకు వెళ్లి సత్కరించదలిచామని గురు పూజోత్సవం సందర్భంగా తమ చిన్ననాటి గురువులతో ఆత్మీయ అనుబంధాలను గుర్తు చేసుకున్నామని, ఇటువంటి కార్యక్రమం ద్వారా తమ చిన్ననాటి గురువులతో ఆత్మీయ అనుబంధాలను పంచుకుంటున్నట్లు, గురువుల గృహాలకు వెళ్లి వారి బాగోగులు, కుటుంబ సమాచారం తెలుసుకొని కలవడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థి, పాఠశాల ప్రధానోపాద్యాయుడు బట్టు మధు, అంజలి స్కూల్ కరస్పాండెంట్ అలక సైదిరెడ్డి, మరియానంద స్కూల్ ప్రిన్సిపాల్ పి.లూకాస్, పూర్వ విద్యార్థులు కురువెళ్ల సత్యం, గూడూరు చంద్రయ్య, కందిబండ సైదయ్య, కందిబండ సురేష్, అశోక్ తదితరులున్నారు.




## వైభవంగా శ్రీ సాయినాథుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్లచెరువు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవములు, హారతులు, పంచామృత అభిషేకములు, దైవనామ స్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కా ్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ. శివధనుంజయశర్మ, సురేంద్రశర్మ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బిసి కులగణన వెంటనే చేపట్టాలి

**- జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలి**

**- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హుస్సేన్**

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

దేశంలో ఎసీ ్స, ఎస్టీ, బిసి కులాల కులగణన వెంటనే చేపట్టి పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు కల్పించాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్ల మల్ల హుస్సేన్ అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఆర్‌అండ్ బి అతిధిగృహంలో జరిగిన మాల మహానాడు ముఖ్య నాయకుల సమావేశంలో ఆ యన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ 15 శాతం నుండి 25 శాతం, ఎస్టీ రిజర్వేషన్ 6 శాతం నుండి 10శాతం, బిసి రిజర్వేషన్ 27 శాతం నుండి 50శాతానికి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగబద్దంగా వెనుకబడిన కులాలు, వర్గాలకు సామాజిక న్యాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్సీలో 59 కులాల్లో మాదిగలు రాజ్యాంగబద్ధంగా మాల సోదరులకు రావాల్సిన నిధులు, ఉపాధి అవకాశాలు వారే పొంది మాల సోదరులను బదనాంచేస్తూ



తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం మాదిగలు, మాలలు ఒక్కటై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు అసెంబ్లీ అధ్యక్షులు ఇట్టిమళ్ల శ్రీను, ఉపాధ్యక్షులు ఇట్టిమళ్ల బెంజిమన్, నాయకులు వీసం రాములు, ఇట్టిమళ్ల రామకృష్ణ, ఇట్టిమళ్ల విమన్ తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువు- కోదాడ రహదారిపై కూలిన బ్రిడ్జికు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు

మేళ్లచెరువు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



మండలకేంద్రమైన మేళ్లచెరువు నుండి కోదాడ ప్రధాన రహదారిపై కందిబండ సమీపంలో కూలిన బ్రిడ్జిని గురువారం ఆర్ అండ్‌బి అధికారులు బి.సత్యనారాయణరెడ్డి, ఖాజాగౌడ్, రమేష్, సతీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈ రమేష్ మాట్లాడుతూ బస్సులు, లారీలు నడిచేందుకు యుద్ధప్రాతిపదికన తాత్కాలిక మరమ్మ తులు చేయిస్తామన్నారు. వారంరోజుల్లో వాహనాల రాకపోకలు జరిగే విధంగా మరమ్మతులు చేయిస్తున్నామని తెలిపారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త




హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ 1, 2 ల ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాదాకృష్ణన్ జయంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆదర్శవంతమైన ఉపాధ్యాయుడిగా, రాష్ట్రపతిగా సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవ గొప ్పదన్నారు. విద్యార్దులు ఆయనస్ఫూర్తితో రాణించి గొప్పపేరు తెచ్చుకోవడంతోపాటు జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రామారావు, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు నాగారు ్జన, బాలరాజు, అధ్యాపకులు డాక్టర్ నగేష్, సునంద, ప్రియాంక, ఇతర అధ్యాపక బృందం, అదా ్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.20 వేలు ఇవ్వాలి

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల మూలంగా పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే రూ.20 వేలు నష్టపరిహారం అందించాలని సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పల్లె వెంకటరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వర్షాల మూలంగా నష్టపోయిన పొలాలను సిపిఎం పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజూర్‌నగర్ మండలంలో ఉన్న అన్ని గ్రామాలలో వర్షాల వలన సుమారు 10 00 ఎకరాల పంట నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా తెగి పోయిన రోడ్లను ఆర్ అండ్‌బి అధికారులు తక్షణమే మరమ ్మతులు చేయించాలని అన్నారు. విద్యుత్ అధికారులు పంట పొలాల్లో పడిపోయిన విద్యుత్ స్థంభాలను తీసి కొత్త స్థంభాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల అధ్యక్షులు పోసనబోయిన హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలంశ్రీను, రేపాకుల మురళి, చందాల భిక్షం, వెంకటనారాయణ, పాశం వీరబాబు, చింతకాయల పర్వతాలు, వెంకన ్న తదితరులు పాల్గొన్నారు.

## దోమలను నివారించి జ్వరాలను అరికట్టాలి

మేళ్లచెరువు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలోని వెంకటరామాపురం, ఎర్రగట్టుతండా, పలు గ్రామాలలో గురువారం ప్రత్యేక పారిశుద్ధ్యం, పరిశుభ్రత పనులను ఎంపివో తిరునగరు గోపి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపివో మాట్లాడుతూ గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, పరిశు భ్రత వల్ల దోమలను నివారించవచ్చని, దోమల నివారణ వల్ల డెంగ్యు జ్వరాలను అరికట్టడం సాధ్యమవుతుందన్నారు. బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారీ, ఫాగింగ్ కార్యక్రమాలను ఎంపివో పరిశీ లించారు. ఈ కార్యక్రమాలలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్‌తోపాటు గ్రామపంచాయితీల సిబ్బంది పాల్గొన్నారు.



# సుందరయ్య కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

తిరుమలగిరి 05 (ప్రభాతవార్త)

తిరుమలగిరి మున్సిపాలిటీలోని సుందరయ్య కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ బల్బులు ఏర్పాటు చేయాలని గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కడెం లింగయ్య మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములుకు వినతిపత్రం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలోని బజార్లు బాగాలేక ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాలకు బురదమయంగా మారాయని తెలిపారు. సుందరయ్య కాలనీకి సిసి రోడ్లు డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకపోయినప్పటికి పరిష్కరించడం లేదన్నారు. కాలనీకి తక్షణమే సిసి రోడ్లు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు శ్రీను, లక్ష్మి, యాదయ్య, నాగేష్, మాంకయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.






## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

అడ్డగూడూరు (ప్రభాతవార్త):



మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. అడ్డగూడూరు మండలం లక్ష్మీదేవికాలువ గ్రామానికి చెందిన పర్రేపాటి వెంకటేష్(25) ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. వెంకటేష్‌తో పాటు కలిసి చదువుకున్న 2009 బ్యాచ్ స్నేహితులు రూ.11వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిగుళ్ళ మహేష్, బండి రమేష్, ఆకుల బిక్షం, గుంజ గణేష్, ఆకుల హరీష్, పనుమటి సతీష్, పనుమటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపాలకు పోలీస్ అనుమతి తప్పనిసరి

**-నియమాలు పాటించాల్సిందే ఎస్ఐ నాగరాజు**

అడ్డగూడూరు (ప్రభాతవార్త):



వినాయక చవితిని పురస్కరించుకుని ఏర్పాటు చేసే గణపతి మండపాలకు పోలీసు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అడ్డగూడూరు ఎస్ఐ డి.నాగరాజు గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక చవితి నిర్వాహకులు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. రోడ్డుకు అంతరాయం లేకుండా ఇంటి యాజమాని అనుమతితో విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. శబ్ద కాలుష్యం ఉపయోగించకూడదని, ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే లౌడ్ స్పీకర్లను వినియోగించుకోవాలన్నారు. రాత్రి వేళ మండపాల వద్ద కమిటీ సభ్యులు కాపలా ఉండాలన్నారు. పోలీస్ శాఖ ఆదేశించిన పలు నియమాలను పాటిస్తూ ఏలాంటి రాజకీయం, రాగద్వేషాలకు పోకుండా వినాయక ఉత్సవాలను మండల ప్రజలంతా ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం**

నేరేడుచర్ల సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త)

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం సూచించారు. ఆయన గురువారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్యకేం ద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అనంతరం ఆశా వర్కర్ల సమావేశంలో మాట్లాడుతూ పరిసర ప్రాంతాలను, గృహాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ దోమలను దరి చేరకుండా చర్యలు తీసుకోవడంతో వ్యాధులను నివారించవచ్చన్నారు. వర్షాకాలంలో ప్రబలే వ్యాధులు, తీసుకోవలసిన జాగ్రత్తలను, సీజనల్ వ్యాదులు గురించి వివరించారు. అనంతరం బదిలీపై వెళ్లిన సూపర్‌వైజర్లు శ్యాంసుందర్‌రెడ్డి, జయమ్మలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు పున్న నాగిని, సౌమ్యశ్రీ, సిహెచ్ఓ శ్రీనివాస్, సూపర్‌వైజర్లు కె.ధనమ్మ, దైదా వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్ జిఎం నర్సయ్య, ఫార్మసిస్ట్ హేమలత తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధిత రైతులను ఆదుకోవాలి

**- కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం**

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త)



అకాల వర్షంతో నష్టపోయిన బాధిత రైతులను ఆదుకోవాలని కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం అన్నారు. గురువారం హుజూర్‌నగర్ పట్టణంలో అకాల వర్షాల వల్ల పొలాల్లో ఇసుక మేటలు వేసిన రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ భారీ వర్షం వల్ల హుజూర్‌నగర్ ప్రాంతంలో వాగులు, చెరువు కట్టలు తెగి వరద ఉధృతికి రైతుల నాట్లు వేసిన పొలాల్లో ఇసుక మేటలు వేసి నష్టపోయారని ఆయన అన్నారు. పొలాల్లో చేరిన ఇసుకను రైతులు తొలగించుకోవాలంటే వేలల్లో ఖర్చవుతుందని ఎకరానికి రూ.50 వేలు అందించి రైతులను ఆదుకోవాలన్నారు. పంట నష్టం నివేదిక తయారు చేసి తక్షణ సహాయం అందించాలని డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన గండ్లు పడ్డ చెరువుల కట్టలు, రోడ్లు మరమ్మతులు వెంటనే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు రేపాకుల వెంకన్న, వీరస్వామి, వీరబాబు, దేవరం పురుషోత్తంరెడ్డి, వీరారెడ్డి, మాధవరెడ్డి, వీరస్వామి, ప్రభాకర్‌రెడ్డి, వడ్లూణపు సోములు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం

నేరేడుచర్ల సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండల స్థాయిలో పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ గురువారం బహుమతులు అందజేశారు. ప్రముఖ వ్యాపారవేత్త, లయన్స్‌క్లబ్ సభ్యులు తాటికొండ జానకిరాంరెడ్డి రూ.15 వేలువెచ్చించి బహుమతులను విరాళంగా ఇచ్చారు. మండలస్థాయి క్రీడా పోటీలలో కబడ్డీ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్‌దిన్నె బాలికలు మొదటి బహుతి, సోమవారం బాలికలు 2వ బహుమతి, కబడ్డీ పోటీలలో బాలుర విభాగంలో బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు మొదటి బహుమతి, ప్రగతి విద్యాలయంవిద్యార్థులు 2వ బహుమతి, వాలీబాల్ క్రీడలో దిర్శించర్ల బాలికలు మొదటి బహుమతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల బాలికలు 2వ బహుమతి, వాలీబాల్ బాలుర విభాగంలో బిసి గురుకుల పాఠశాల మొదటి బహుమతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల బాలురు 2వ బహుమతి, ఖోఖో ఆటలో జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల సోమవారం బాలికలు మొదటి బహుమతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల బాలికలు 2వ బహుమతి సాధించారు. బాలురవిభాగంలో బిసి గురుకుల పాఠశాల మొదటి బహుమతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెంచికల్‌దిన్నె 2వ బహుమతిని సాధించగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, మున్సిపల్ వైస్ చైర్మన్ అలక సరిత, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొణతంవెంకటరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ సరిత, పెంచికల్‌దిన్నె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అంజలి స్కూల్ ప్రధానోపాధ్యాయులు అలక సైదిరెడ్డి,బిసి గురుకుల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు యాదగిరి, ఏసుపాదం, శ్రీనివాస్, అశోక్, భాస్కర్, విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సిపిఐఎం నుండి ముస్కు భిక్షం బహిష్కరణ

నల్లగొండ 05 (ప్రభాతవార్త)

భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నల్లగొండ మండల కమిటీ సిపిఐ(ఎం) పెద్ద సూరారం గ్రామానికి చెందిన ముస్కు భిక్షంను పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు ఆ పార్టీ నల్లగొండ మండల కార్యదర్శి నలపరాజు సైదులు గురువారం తెలిపారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన్న ముస్కు భిక్షంను పార్టీ నుండి బహిష్కరణ చేయడం జరిగిందన్నారు. ఈరోజు నుండి పార్టీకి భిక్షంకు ఏలాంటి సంబంధం లేదన్నారు.

## పాఠ్య పుస్తకాలు అందించిన ఎమ్మెల్యే

తిరుమలగిరి 05 (ప్రభాతవార్త)



ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్యాంశాల బోధన ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ విద్యార్థులకు వారి సొంత డబ్బులతో పాఠ్య పుస్తకాలను కొనుగోలు చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.నరేష్, జిల్లా నాయకులు సుంకరి జనార్దన్, జమ్మిలాల్, అంబేద్కర్, శాగంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కొరకు డయల్ యువర్ చైర్‌పర్సన్

తిరుమలగిరి 05 (ప్రభాతవార్త)



తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధి లోని అన్ని వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా మున్సిపాలిటీ కేంద్రంలో ప్రతి మంగళవారం డయల్ యువర్ చైర్‌పర్సన్ కార్యక్రమం నిర్వహి స్తున్నట్లు మున్సిపల్ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు గురువారం తెలిపారు. ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే 98850 35904, 970 4093797 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయాలి

నాగారం 05 (ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కడియం కుమార్ డిమాండ్ చేశారు. గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ, ఎస్టీ కాలనీల అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భూమి లేని నిరుపేదలను రెండు ఎకరాల భూమిని మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని అన్నారు. ఇల్లు లేని వారిని గుర్తించి ప్రభుత్వం ఇల్లు కట్టి ఇవ్వాలని అన్నారు. అన్ని ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికంగా మారడంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, భిక్షం, స్వరూప, మారయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీ బీజేపీ

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5:



ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పిట్టల శ్రీనివాస్ అన్నారు. గురువారం హాలియాలో బీజేపీ ఓబీసీ మోర్చా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ జనాభాలో 50 శాతం ఉన్న బీసీలు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని, సభ్యత్వ నమోదులో ఓబీసీ మోర్చా సభ్యులు క్రియాశీలకంగా పని చేయాలన్నారు. కార్యక్రమంలో మోర్చా రాష్ట్ర కోశాధికారి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెండే అనిల్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి కనకయ్య, ఐతరాజు నాగరాజు ముద్ద నవీన్, గోగు వెంకన్న, మరి వెంకటయ్య, మన్నెం లింగయ్య, రాజశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపాల్ కమీషనర్‌ను సన్మానించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు



హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5: హాలియా మున్సిపాలిటీ నూతన కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామదుర్గారెడ్డిని హాలియా పట్టణ కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా పట్టణ నాయకులు అయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపాల్ చైర్‌పర్సన్ గౌరవ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, ఉపాధ్యాక్షులు నామని సుదాకర్, నాయకులు ఎండి బాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం నిర్వహించాలి

హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5:



ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించాలని సీడీపీవో ఉదయశ్రీ అన్నారు. గురువారం అనుముల ప్రాజెక్టు పరిధిలోని అలీనగర్‌లో పోసణ మాసంలో భాగంగా గృహ సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీ బాలింతలు, శ్యామ్, మ్యామ్ పిల్ల గృహాలను సందర్శించి ఆ పిల్లల బరువు ఎత్తు పోసణ స్థాయి గురించి గర్భవతి తీసుకోవాల్సిన పోషకాహారం, బాలింత పాలిచ్చే పద్ధతులు పోషకాహారము, పరిశుభ్రత , పిల్లల బరువులు క్రమంగా ఎలా పెరుగుతారు అనే దాని గురించి వివరించారు. అదే విధంగా గర్భిణీలకు హెల్త్ చెకప్స్, ప్రతి రోజు ఐఎఫ్ఏ, క్యాల్షియం ట్యాబ్లెట్ తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, అలీనగర్ అంగన్‌వాడీ టీచర్ ఫర్జానా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం



**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5:** హాలియాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురుపూజోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్ అధ్వర్యంలో సర్వేపల్లి రాధాకృష్ణన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులకు ప్రేమగా విద్యను బోధించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సంజీవరెడ్డి, శిల్పా, లింగమూర్తి, హరికృష్ణ, అదిరెడ్డి, విద్యార్థులు శరణ్య, పూజిత, నందిని, ఉదయ్, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో:** హాలియాలోని జెడ్‌పీహెచ్ఎస్ పాఠశాలలో



గురుపూజోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాదాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుండా కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు అన్నబత్తుల శైలజ, అక్కయ్యబాబు, వెంకట్‌రాంరెడ్డి, షాబుద్దీన్, చంద్రయ్య, శకుంతల, శ్రీదేవి, వసంత తదితరులు పాల్గొన్నారు.

**కృష్ణవేణి పాఠశాలలో:** హాలియాలోని కృష్ణవేణి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేవారు. అనంతరం విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు బహుమతులను అందజేసి విద్యార్థులు పలు నృత్యాలను చేశారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నిమ్మల లక్ష్మారెడ్డి, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుపూజోత్సవం సందర్భంగా జానాను సన్మానించిన యువజన నాయకులు


హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5:



గురుపూజోత్సవం సందర్భంగా మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డిని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సాగర్ హిల్‌కాలనీలోని జానా నివాసంలో రాజకీయ గురువు జానారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అడ్వకేట్ బెల్లం శ్రీనివాస్‌యాదవ్, సాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పగడాల నాగరాజుయాదవ్, రంగారెడ్డి, కాంసాని తిరుమలయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో గురువుల పాత్ర కీలకం

ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థులు



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** భారత తొలి ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, జెడ్పి ఉన్నత పాఠశాలల్లోని ఉపాధ్యాయులందరిని ఆగ్రామానికి చెందిన సిఐ, పూర్వ విద్యార్థి బూరుగు శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో ఆ పాఠశాలల పూర్వ విద్యార్థులు గురువారం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు సర్వేపల్లి చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి మాట్లాడారు. సమాజంలో గురువుల పాత్ర కీలకమైనదని, ఉపాధ్యాయుల వల్లే సమాజంలో మార్పు వస్తుందని అన్నారు. ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ఎం పెరుమాళ్ళ వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో హెచ్ఎం జానకి అధ్యక్షతన ఆయా పాఠశాలల్లో వేర్వేరుగా జరిగిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాజీ ఉపసర్పంచి సాగర్ల నరేష్, నర్రా శ్రీకాంత్ రెడ్డి, మేడి శ్రీనివాస్, ఆసరా స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ, మేడి వీరస్వామి, నాయకులు పల్లపు భీమయ్య, సిరిపంగి గోపాల్, ఉపాధ్యాయులు సూర్యప్రకాష్, చంద్రయ్య, నీరజ, అనీస్, ఫాతిమా, నరసింహా, సరస్వతి, చంద్రశేఖర్, పవన్, భారతి, విమల, సిబ్బంది తయ్యాబా సుల్తానా, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీమోర్చా హైదరాబాద్ ఇంచార్జ్‌గా మొగులయ్య

రామన్నపేట, సెప్టెంబరు5 ప్రభాతవార్త



భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా హైదరాబాద్ నగర ఇంచార్జ్‌గా పట్టణానికి చెందిన ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నకిరెకంటి మొగులయ్యను నియమిస్తూ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఈ మేరకు గురువారం ఉత్తర్వులు అంజేశారు. ఈ సందర్భంగా మొగులయ్య మాట్లాడుతూ బి.జె.పి రాష్ట్ర అధిష్టానం నాపై నమ్మకం ఉంచి హైదరాబాద్ భాగ్యనగర ఇంచార్జ్‌గా నియమించడం పట్ల సంతోషంగా ఉందని, ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బి.జె.పి పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు దళితుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని తెలిపారు. నియమకానికి సహకరించిన బి.జె.పి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి, కొండేటి శ్రీధర్‌కు ఆయన కృతజతలు తెలిపారు.

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు అభినందనీయం



**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5:** విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమని అనుముల మండల విద్యాధికారి బాలు నాయక్ అన్నారు. అనుముల మండలంలోని వివిధ పాఠశాలలో ఉత్తమ సేవలు అందించిన ఐదుగురు ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో గురువారం రాష్ట్ర రోడ్డు భవనాల వాల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందజేశారు. అనంతరం అవార్డు గ్రహీతలను పీఆర్‌టీయు టీఎస్ అనుముల మండలం అధ్వర్యంలో మండల విద్యాధికారి లావూరి బాలు నాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఉత్తమ విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వేమారెడ్డి, హాలియా ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయురాలు మచ్చా సునీత, శ్రీనివాస్ చక్రవర్తి, స్కూల్ అసిస్టెంట్ జెడ్‌పీహెచ్ఎస్ మారేపల్లి, చింతగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దేవిరెడ్డి సత్యావతి, హాలియా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ హైమావతి తదితరులను అభినందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షులు మంచికంటి మధు, చెన్ను వెంకట రెడ్డి, కొల్లు శ్రీనివాస్‌రెడ్డి, విజయ్‌కుమార్, మందా సైదులురావుగౌతమ్, పెనుగొండ సుబ్బారావు, జేరిపోతుల లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# గురువులు దేవునితో సమానం

## సమాజానికి ఆణిముత్యాలు లాంటి పౌరులను అందించాలి

## ప్రభుత్వ విద్యను పటిష్టం చేయడానికి అన్ని చర్యలు

## రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలి

## కవి, రచయిత, రాజ్యసభ సభ్యుడు విజయేంద్ర ప్రసాద్





*నల్లగొండ 05 ప్రభాతవార్త*

ఉపాధ్యాయులతో పట్టుదలతో పనిచేస్తే సమాజానికి ఆణిముత్యాల లాంటి పౌరులను తయారు చేయవచ్చుని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని గుండగోని మైసయ్య ఫంక్షన్‌హాల్లో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కవి, రచయిత రాజ్యసభ సభ్యుడు విజయేంద్రప్రసాద్, ఎంపి, ఎమ్మెల్యేలు, కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌తో కలిసి ఉపాధ్యాయుడు, భారత రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గురువులు దేవునితో సమానమని ప్రభుత్వ పాఠశాలలో చదివిన ఎంతో మంది ప్రస్తుతం సమాజంలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని మంత్రి అన్నారు. తనకు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించినప్పుడు దేవాలయాలను సందర్శించిన అనుభూతి కలుగుతుందని చెప్పారు. అయితే ఇటీవల కాలంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థలో అనేక మార్పులు కనిపిస్తున్నాయని క ొన్ని పాఠశాలల్లో విద్యార్థుల కంటే ఉపాధ్యాయుల సంఖ్య ఎక్కువగా ఉందని ఇలాంటి పరిస్థితులు మారాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు టీచర్లు తమ సొంత పిల్లలను చదివిం చినట్లుగానే విద్యార్థులను చదివించాలని టీచర్లు పట్టుదలతో పనిచేస్తే సమాజానికి ఆణిముత్యాల లాంటి పౌరులను తయారు చేయవచ్చని అన్నారు. విద్యా వ్యవస్థను పటిష్టం చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకు ంటుందని స్పష్టం చేశారు. రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నల్గొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచేందుకు జిల్లా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. విద్యా వ్యవస్థ అభివృద్ధికి తన వంతు కృషిలో భాగంగా కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి జూనియర్ కళాశాలతో పాటు ఇటీవల బొట్టుగూడ పాఠశాలను ప్రతీక్‌రెడ్డి ఫౌండేషన్ నిధులతో నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన కవి, రచయిత, రాజ్యసభ సభ్యులు కోడూరి విశ్వవిజయేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థ పట్ల నమ్మకాన్ని కలిగించే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులుగా మారాల్సిన అవసరం ఉందని అన్నారు. నేను నుండి మన అనే మనస్తత్వాన్ని విద్యార్థుల్లో కల్పించాలని అలాంటి సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు నేర్పించాలని చెప్పారు. ఢిల్లీలో పబ్లిక్ పాఠశాలల్లో సీట్లు దొరకడం లేదని అన్ని ప్రాంతాలలో ఆ విధమైన పరిస్థితిని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని చెప్పారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా వ్యవస్థను కార్పోరేట్ విద్యా వ్యవస్థకు ధీటుగా తీర్చిదిద్దాలని ఇందుకు సామాజిక బాధ్యతగా పనిచేసి ప్రైవేట్ మాదిరిగానే డిజిటల్ విద్య వ్యవస్థకు కృషి చేయాలని అన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని కోరారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ విద్యకు సాధికారత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ కృషికి ఉపాధ్యాయులు సైతం సహకరించాలని కోరారు. నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ తెలంగాణ విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ప్రపంచాన్ని నిర్మించే శక్తి ఉపాధ్యాయులకు ఉందని ప్రభుత్వ పాఠశాలలు ఎందుకు మూతపడుతున్నాయో ఉపాధ్యాయులు ఆలోచించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలకు తగ్గట్టుగా బోధనా పద్దతులు మారాల్సిన అవసరం ఉందని ఇందుకు ఉపాధ్యాయులు బోధనా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు విద్య ఒక సాధనమని విద్యా వ్యవస్థలో కృత్యాధార పద్దతికి ప్రాధాన్యత ఇవ్వాలని చెడు మార్గం వైపు పయనిస్తున్న యువతను విద్య ద్వారా మళ్లించాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి భిక్షపతి స్వాగతోపన్యాసం చేయగా ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డిఓ రవి, మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మెన్ అబ్బగోని రమేష్‌గౌడ్, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి, పార్లమెంట్ సభ్యులు, ముఖ్య అతిథులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలు పూలమాలలతో సత్కరించారు.

---

# పట్టుకున్న మద్యాన్ని ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు

*నాగారం 05 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో 36 లిక్కర్ కేసులలో పట్టుబడిన మద్యాన్ని గురువారం జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో మద్యాన్ని మరియు బీర్లను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్వంసమైన మద్యం దాదాపు 240 లీటర్లు ఉంటుందని తెలిపారు. అక్రమంగా మద్యం అమ్మకాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి ఎక్సైజ్ శాఖ సిఐ రజిత, టాస్క్‌ఫోర్స్ ఇన్స్‌ఫెక్టర్ మల్లేష్, ఎక్సైజ్ ఎస్ఐ మూర్తి, నాగారం ఎస్ఐ ఐలయ్య, ఏఎస్ఐ వెంకటరాములు, రైటర్ శేఖర్, కానిస్టేబుల్స్ ఎల్లయ్య, నారాయణరెడ్డి, వెంకన్న, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

---

# దేశభక్తి, త్యాగం విద్యార్థులు నేర్చుకోవాలి

## - సిఐ జి.చరమందరాజు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



విద్యార్థులు చదువుతోపాటు దేశభక్తి, త్యాగం, సామాజిక స్పృహ వంటివి నేర్చుకోవాలని సిఐ జి.చరమందరాజు అన్నారు. గురువారం పట్టణంలోని ఎండిఆర్ పాఠశాలలో ఆగష్టు 15 సం దర్భంగా ఒక ప్రైవేట్ టెలివిజన్ ఛానల్ నిర్వహించిన కాం పిటేష న్‌లో విజేతలుగా బహు మతులు పొందిన 30 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ఉపా ధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్ర మంలో వారికి అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనదేశ చరిత్ర, సంస్కృతి తెలుసుకొని దేశ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ప్రిన్సిపాల్ నలబోలు భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని తెలియజేస్తూ క్రమశిక్షణ అలవర్చు కొని ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రుల ఆశయాలు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

---

# రైతులందరికీ రుణమాఫీ జరిగే వరకు కుటుంబ నిర్ధారణ చేయాలి

*నేరేడుచర్ల సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ జరిగే వరకు కుటుంబాన్ని నిర్ధారణ చేయాలని బిఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు గురువారం కోరారు. నమోదు ప్రక్రియకు గడువు విధించకుండా రుణమాఫీ కుటుంబ నిర్ధారణ వేగవంతం చేయాలని, రైతు రుణమాఫీ కాని రైతుల పేర్లు నమోదుప్రక్రియ సజావుగా జరగకపోవడంతో చాలా మంది రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. రుణమాఫీ కోసం రూపొందించిన యాప్ ఆన్‌లైన్ ఇబ్బందులు రావడంతో రుణమాఫీ నమోదు ప్రక్రియ నత్తనడకన సాగుతుందని తెలిపారు. కుటుంబ నిర్ధారణ ఆలస్యంగా జరుగుతుండటంతో రైతులు బ్యాంకుల చుట్టూ, వ్యవసాయ కార్యాలయాల శాఖ చుట్టూ, వ్యవసాయ సహకార సంఘాలకు గ్రామ పంచాయితీలలో దూర ప్రాంతాల నుండి వచ్చిన రైతులు బారులు తీరుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు అధికారుల గణాంకాల ప్రకారం 50శాతం మాత్రమే కుటుంబ నిర్ధారణ చేశారని కుటుంబ ఆధార్ కార్డు లింక్‌తో మరి కొంత మందికి కాలేదు. రేషన్ కార్డు లేక కొంత మంది రైతులకు రుణమాఫీ జరగలేదు. వివిధ కారణాలతో రుణమాఫీ కాక రైతులు ఇబ్బంది పడుతున్నారనిప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులందరికీ రుణమాఫీ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నరసింహులుకు నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో గడసంతల నరసింహులు అనారోగ్యంతో మృతిచెందగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గురువారం నరసింహులు పార్థీవ దేహానికి నివాళులర్పించారు. అతడి కుటుంబాన్ని పరామర్శించి, అండగా ఉంటామని భరోసానిచ్చారు.

## మాజీ ఎంఈఓకు ఘన సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రాన్ని చెందిన రిటైర్డ్ ఎంఈఓ, రాష్ట్ర ఉత్తమ అవార్డు గ్రహీత బల్ల దామోదర్‌కు పూర్వ విద్యార్థులు గురువారం చేనేత శాలువాతో సత్కరించి మరోసారి ఆశీర్వాదం పొందారు. గురుపూజోత్సవం సందర్భంగా వారు దామోదర్ ఇంటికి వెళ్లి గురుపూజోత్సవవ శుభాకాంక్షలు చెప్పి సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో రేగు సిద్ధులు, ఇంజ మహేష్, పాండవుల బసవయ్య, కాసోజు బ్రహ్మం, కోయ బాలు తదితరులు పాల్గొన్నారు.

## పాడిగేది మృతి చెందిన రైతుకు సందిల భాస్కర్ గౌడ్ సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రానికి చెందిన కోయ యాదగిరి పాడి గేదే(బర్రె) పాము కాటుకు గురై బర్రె మరణించగా పశువుల యజమానికి గురువారం రాజాపేట పాల సొసైటీ చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

## ఆశా కార్యకర్తలచే అంగన్వాడీ టీచర్‌కు సన్మానం

రాజాపేట ప్రభాతవార్త:



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాజాపేట మండల కేంద్రంలోని రాజాపేట-2 అంగనా వ్డీ కంఏద్రంలో అంగన్వాడీ టీచర్ పార్వతికి గురువారం ఆశా కార్యకర్తలు కృష్ణనీల, లక్ష్మి ప్రసన్న చిన్నారులు పూల బొకే అందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం చిన్నారులకు ప్రాజెక్ట్ ఆఫీసర్ సీడీపీఓగా, సెక్టార్ సూపర్వైజర్‌గా, అంగన్వాడీ టీచర్‌గా, ఆయాగా చిన్నారులను అలంకరించారరు. అనంతరం అంగన్వాడీ టీచర్ వైరాగ్యం పార్వతి పిల్లలకు మిఠాయిలు పంపకం చేశారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, అమ్మ ఆదరర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కోట భాగ్యలక్ష్మి, విజయ్‌లు మాట్లాడుతూ.. భారత దేశంలో పుట్టడం మన అదృష్టమని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి ఎన్నికైన పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బల్ల దామోదర్ రావును సన్మానించారు. అనంతరం ఉపాధ్యాయులను, ఏఎంసీ చైర్మన్‌లను విద్యార్థులు పూలమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు దేసా శ్రీనివాసచారి, పెద్ది బిక్షమయ్య, పలుగుల సతీష్ కుమార్, జ్యోతి, చింతలపూడి విగ్నేశ్వర రావు, శ్రీరాంభట్ల మాధురి, భాషట్టి విష్ణు, బీరవెల్లి హరిత, బండి మధుకర్, రాజమైన అంబాజీ, ఆదరాసుపల్లి వెంకటలక్ష్మి, మల్లం చంద్రమౌళి, సీఆర్పి పెద్దకుల భాస్కర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:




యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉత్తమ ఎంపీడీవోగా స్వాతంత్ర దినోత్సవంన అవార్డు స్వీకరించిన యాదగిరిగుట్ట ఎంపీడీవో కె.నవీన్ కుమార్‌ని గురువారం ప్రభుత్వ విప్, ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అభినందించి, సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, ఆలేరు మాజీ ఎంపీపీ గందమల్ల అశోక్, సైదాపూర్ మాజీ ఉపసర్పంచ్ దుంబాల వెంకటరెడ్డి, కానుగ బాలరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రాజాపేటను సందర్శించిన వ్యవసాయ సహాయ సంచాలకులు శాంతి నిర్మల

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలంలోని చల్లూరు రాజాపేట రైతు వేదికలోని రేషన్ కార్డులేని రుణమాఫీ నిలిచిపోయిన రైతుల వివరాల నమోదు ప్రక్రియ కార్యక్రమాన్ని గురువారం యాదగిరిగుట్ట వ్యవసాయ సహాయ సంచాలకులు శాంతి నిర్మల పరిశీలించారు. జరుగుతున్న ప్రక్రియను పరిశీలించి తగు సూచనలు అందజేసి విరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్వాహణ పట్ల అభినందించారు. సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏవో అపర్ణ, ఏఈవోలు అంజయ్య, ప్రిణీత వినిత, రైతులు తదితరులు ఉన్నారు.



## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అడుగు జాడల్లో యువత ముందుకు సాగాలి

వలిగొండ ప్రభాతవార్త:



సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అడుగు జాడల్లో యువత ముందుకు సాగాలని ఏజెఆర్ ఫౌండేసన్ వ్యవస్థాపకులు ఎలిమినేటి జంగారెడ్డి యువతకు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా విగ్రహదాత, ఏజెఆర్ ఫౌండేషన్ చైర్మన్ జంగారెడ్డి పాల్గొని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను ఎంతో కష్టపడి అతి బీదరికం అనుభవించి కొంత సంపాదించానని, నా సంపాదనలో తన ఊరికి, బీదరికంతో బాధపడుతున్న వారికి నాకు తోచిన సహాయాన్ని అందిస్తున్నాను అని, ఆర్థికంగా బలపడిన వారు పేదవారికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ఏజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవాకార్యక్రమాలు ముందు ముందు చేపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ్ కులస్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ ప్రభాతవార్త:



మండలంలోని వివిధ గ్రామాలలో ఇటీవల కాలంలో పెండ్లిల్లు అయిన ఆడపడుచులకు ప్రభుత్వం కానుకగా అందించే కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని మొత్తం 118 చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు పరుస్తుందని అన్నారు. భువనగిరి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం అదిస్తున్న సంక్షేమ పతకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని, ఉచిత బస్సు ప్రయాణంతో మహిళా మనులు చాలా సంతోషంగా ఉన్నారన్నారు. ముఖ్యంగా నియోజకవర్గ ప్రజలకు సాగు నీరు, తాగునీరు సమస్య లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. అధికారులు ప్రభుత్వ సంక్షేమ పతకాలు ప్రతి గడపకు అందేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది నాయకులు పాశు సత్తిరెడ్డి, కంకల కృష్ణయ్య, నూతి రమేష్‌రాజు, వాకిటి పద్మ అనంతరెడ్డి, తుమ్మల యుగేందర్ రెడ్డి, గూడూరు శివ శాంతి రెడ్డి, బత్తిని లింగయ్య, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీషుని సేవలో ఎమ్మెల్యే కోదండరామ్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని గురువారం తెలంగాణ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రామ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారికి కార్య నిర్వహణాధికారి భాస్కర రావు దర్శన ఏర్పాట్లు గావించారు. వేద పండితులచే వేదాశీర్వచనం అందజేశారు.

